లక్ష్యం సమస్యమీది..! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
జనరల్ మేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ : 7093410700

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం విలేఖరులు కావలెను లక్ష్యం TV NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని14 వ వసంతంలో అడుగిడిన నేపధ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగు దిన పత్రికకు"
తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవి కి జిల్లాలవారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
జనరల్ మేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ : 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:239 గురువారం 23-10-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## ఏపీ-యూఏఈ మధ్య పారిశ్రామిక బంధం
# బలపడేందుకు సహకరించండి

- షిప్ బిల్డింగ్ నుంచి డేటా సెంటర్ల వరకు ఏపీలో అపారమైన అవకాశాలు
- యూఏఈలోని తెలుగువారి అభివృద్ధికి తోడ్పాటు అందించండి
- మోదీ చొరవతోనే దేశంలో విప్లవాత్మక మార్పులు
- దుబాయ్‌లోని భారత ఎంబసీ ప్రతినిధులతో జరిగిన భేటీలో సీఎం చంద్రబాబు



**దుబాయ్, అక్టోబర్ 22 లక్ష్యం న్యూస్** ఆంధ్రప్రదేశ్-యూఏఈ మధ్య పారిశ్రామిక బంధం బలపడేలా సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుబాయిలోని భారత రాయబార కార్యాలయం ప్రతినిధులను కోరారు. పెట్టుబడుల సాధనకు, నవంబర్ నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానాలు పలికేందుకు యూఏఈలో మూడు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం సీఎం చంద్రబాబు దుబాయ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా దుబాయ్, అబుదాబి దేశాల్లో భారత రాయబార కార్యాలయం ప్రతినిధులతో సీఎం భేటీ అయ్యారు. దుబాయ్ ఇండియన్ కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, అబుదాబిలోని ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ అమర్నాథ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. దుబాయ్ సహా యూఏఈ దేశాల్లోని వివిధ కంపెనీల వివరాలు, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అనువుగా ఉంటుందనే అంశాలపై వారితో చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, పెట్రో కెమికల్స్, పోర్టులు, లాజిస్టిక్స్, ఏవియేషన్, ఇండస్ట్రియల్ పార్కులు, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, ఆతిథ్య రంగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేలా ఏపీలో వనరులు, అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. గూగుల్ సంస్థ విశాఖలో అతిపెద్ద డేటా ఏఐ హబ్ 15 బిలియన్ డాలర్లతో పెట్టుబడులు పెడుతోందని సీఎం వారికి వివరించారు. ఏపీకి 1054 కిలోమీటర్ల పొడవైన సుదీర్ఘ తీరప్రాంతంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, హార్బర్లను



అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్టు సీఎం వివరించారు. యూఏఈ దేశాల సావరీన్ ఫండ్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపైనా వారితో ముఖ్యమంత్రి చర్చించారు. ఆంధ్రప్రదేశ్ లో వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా దుబాయ్ సహా వివిధ దేశాల కంపెనీలకు వివరించాలని ఎంబసీ ప్రతినిధులకు సీఎం సూచించారు.

మిగతా 6 లో

# అయ్యప్ప సేవలో రాష్ట్రపతి..

**(కేరళ నుంచి)** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కేరళ పర్యటనలో ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలకు చేరుకున్నారు. ఇరుముడితో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆరు కాన్వాయ్‌లతో ద్రౌపది ముర్ము ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలకు చేరుకున్నారు. రాష్ట్రపతి కోసం నిబంధనలు సడలించిన అధికారులు వాహనాల్లో శబరిమల చేరుకునేలా ఏర్పాట్లు చేశారు



## ఉగ్రవాదంపై
# కలిసి పోరాడదాం..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా అయాయి . భారత ప్రధాని మోదీతో తాను ఫోన్‌లో మాట్లాడానని, వివిద కీలక అంశాలపై ఆయన హామీ ఇచ్చారని ట్రంప్ ప్రకటించగా, అలాంటి ఫోన్ కాల్ ఏదీ జరగలేదని భారత ప్రభుత్వం స్పష్టం చేయడంతో గందరగోళం నెలకొంది.వైట్‌హౌస్‌లో జరిగిన దీపావళి వేడుకల సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, "నేను ఈరోజే మీ ప్రధానమంత్రితో మాట్లాడాను. మా మధ్య గొప్ప సంభాషణ జరిగింది. వాణిజ్యంతో పాటు అనేక విషయాలు చర్చించాం" అని విలేకరులతో అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ గణనీయంగా తగ్గిస్తుందని నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ పునరుద్ఘాటించారు. అంతేకాకుండా, గతంలో భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తాను ఆపగలిగానని ఇంకోకసరి వ్యాఖ్యానించారు.అయితే, ట్రంప్ చేసిన ఈ ప్రకటనలను భారత ప్రభుత్వం తోసిపుచ్చింది. ప్రధాని మోదీకి, ట్రంప్‌కు మధ్య జరిగిన దీపావళి ఫోన్ సంభాషణలో ఇలాంటి అంశం ప్రస్తావనకు రాలేదని స్పష్టం చేసింది. ఇంధన దిగుమతులపై భారత్ తన ప్రయోజనాలను కాపాడుకుంటుందని, వినియోగదారుల ప్రయోజనాలే



తమకు ముఖ్యమని పరోక్షంగా ఓ ప్రకటన విడుదల చేసింది.మరోవైపు, ప్రధాని నరేంద్ర మోదీ ఆన్‌లైన్‌లో ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దీపావళి శుభాకాంక్షలు తెలిపినందుకు ధన్యవాదాలు చెబుతూనే, ఆయన వ్యూహాత్మకంగా స్పందించారు. "మీ ఫోన్ కాల్, దీపావళి శుభాకాంక్షలకు ధన్యవాదాలు. ఈ వెలుగుల పండుగ సందర్భంగా మన 2 గొప్ప ప్రజాస్వామ్య దేశాలు ప్రపంచానికి ఆశాకిరణంగా నిలవాలి. అన్ని రకాల ఉగ్రవాదంపై కలిసికట్టుగా పోరాడాలి" అని తన పోస్టులో పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరాటానికి ప్రాధాన్యం ఇస్తూ మోదీ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి

# రాజయ్యపేటకు జగన్..



మిగతా 6 లో

**రాజయ్యపేట ,అక్టోబరు 22 లక్ష్యం న్యూస్** అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు ప్రతిపాదనతో అట్టుడుకుతున్న ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పార్కును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, వారికి సంఘీభావం తెలిపేందుకు వైసీపీ నేతలు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా తమ గోడును విన్నవించిన మత్స్యకార మహిళలు.. ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఎదుట వారి ఆవేదన వ్యక్తం చేశారు.మత్స్యకారుల సమస్యలను విన్న బొత్స సత్యనారాయణ వారికి భరోసా ఇచ్చారు. త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి రాజయ్యపేటకు వస్తారని, పార్టీ మొత్తం మత్స్యకారులకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. "బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తున్న ప్రజలు సంఘ విద్రోహ శక్తులా? ఈ నిర్బంధం ఎందుకు?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బల్క్ డ్రగ్ పార్క్‌ను రద్దు చేస్తుందని బొత్స సత్యనారాయణస్పష్టం చేశారు. హోంమంత్రి అనితకు పాలన చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోవాలని

మిగతా 6 లో

# ఏపీని స్పోర్ట్స్ హబ్‌గా
## మార్చడమే ప్రభుత్వ లక్ష్యం ..

**(ఆస్ట్రేలియా నుంచి):**ఏపీ ను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనికోసం రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో ప్రపంచ ప్రఖ్యాత ఆర్కిటెక్చర్ సంస్థ 'పాపులస్' ప్రతినిధులతో సమావేశమయ్యారు. ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన క్రీడా మైదానాలకు రూపకల్పన చేసిన ఈ సంస్థ సహకారంతో ఆంధ్రప్రదేశ్ లో అంతర్జాతీయ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.పాపులస్ సంస్థ సీనియర్ ప్రిన్సిపల్ ఆర్కిటెక్ట్ షాన్ గల్లఘర్, ఆసియా పసిఫిక్ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ ఎలిజిబెత్ డిసిల్వాలతో మంత్రి నారా లోకేశ్ చర్చలు జరిపారు. 40 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న పాపులస్ సంస్థ.. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం, లండన్ ఒలింపిక్ స్టేడియం, న్యూయార్క్‌లోని యాంకీ స్టేడియం వంటి 3,500కు పైగా ప్రాజెక్టులను డిజైన్ చేసింది. ప్రస్తుతం భారత్‌లో ఎల్ అండ్ టీ సంస్థతో కలిసి పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై పనిచేస్తోంది.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ఏపీలో క్రీడారంగాన్ని బలోపేతం చేసేందుకు సహకరించాలని



కోరారు. "రాష్ట్రంలో అత్యాధునిక స్పోర్ట్స్ స్టేడియంలు, శిక్షణా కేంద్రాల నిర్మాణానికి మీ డిజైన్ సహకారం అందించండి. పర్యావరణ హితమైన, ఇంధన సామర్థ్యం గల క్రీడా, వినోద వేదికల నిర్మాణంలో ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి" అని లోకేశ్ విజ్ఞప్తి చేశారు.గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు కమ్యూనిటీ క్రీడా సముదాయాలు, పర్యాటకాన్ని, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా ఇంటిగ్రేటెడ్ ఈవెంట్ స్పేస్‌ల రూపకల్పనలో కూడా భాగస్వాములు కావాలని ఆయన ఆహ్వానించారు.

## భారత్‌పై పాకిస్థాన్ ఆరోపణలను ...
# ఖండించిన ఆఫ్ఘనిస్థాన్

**(ఆఫ్ఘనిస్థాన్ ,నుంచి)**తమ దేశానికి, పాకిస్థాన్‌కు మధ్య జరుగుతున్న సరిహద్దు ఘర్షణల వెనుక భారత్ హస్తం ఉందంటూ పాకిస్థాన్ చేస్తున్న తీవ్ర ఆరోపణలను ఆఫ్ఘనిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఆ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, అర్థరహితమని కొట్టిపారేసింది. ఈ క్లిష్ట సమయంలో భారత్‌తో తమ సంబంధాలను బలోపేతం చేసుకుంటామని స్పష్టం చేస్తూ పాకిస్థాన్‌కు గట్టి షాక్ ఇచ్చింది.అల్ జజీరా వార్తా సంస్థకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆఫ్ఘనిస్థాన్ రక్షణ మంత్రి మహ్మద్ యాకూబ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్‌పై చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవి, అహేతుకమైనవి, ఏమాత్రం ఆమోదయోగ్యం కానివి. మా భూభాగాన్ని ఇతర దేశాలకు వ్యతిరేకంగా ఉపయోగించాలనే విధానం మాకు లేదు. ఒక స్వతంత్ర దేశంగా భారత్‌తో మాకు సంబంధాలు ఉన్నాయి. మా జాతీయ ప్రయోజనాల మేరకు ఆ బంధాన్ని మరింత పటిష్ఠం చేసుకుంటాం" అని తాలిబన్ వ్యవస్థాపకుడు ముల్లా ఒమర్ కుమారుడైన యాకూబ్ స్పష్టం చేశారు.ఇటీవల అక్టోబర్ 11న ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఘర్షణలు తీవ్రమయ్యాయి. తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) వంటి ఉగ్రవాద సంస్థలకు ఆఫ్ఘన్ ఆశ్రయం ఇస్తోందని పాకిస్థాన్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే, ఆఫ్ఘనిస్థాన్‌తో తమ సంబంధాలు దెబ్బతినడానికి భారతే కారణమని, తాలిబన్ ప్రభుత్వం




భారత్ ఒడిలో కూర్చొని తమపై ప్రాక్సీ యుద్ధం చేస్తోందని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తీవ్ర ఆరోపణలు చేశారు.పాకిస్థాన్ చేసిన ఈ ఆరోపణలను భారత్ కూడా దీటుగా తిప్పికొట్టింది. ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం కల్పిస్తూ, తమ అంతర్గత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి పొరుగు దేశాలపై నిందలు వేయడం పాకిస్థాన్‌కు అలవాటేనని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ బదులిచ్చారు.ప్రస్తుతం తాలిబన్ ప్రభుత్వాన్ని భారత్ అధికారికంగా గుర్తించనప్పటికీ, ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి అధికారుల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో ఆఫ్ఘన్ రక్షణ మంత్రి చేసిన తాజా వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసనలు



మిగతా 6 లో

**తాడేపల్లి:అక్టోబరు 22 లక్ష్యం న్యూస్** ఏపీలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసనలకు వైయస్ఆర్‌సీపీ సిద్ధమైంది. ఇందులో భాగంగా ఈనెల 28న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ధర్నాలు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్ఆర్‌సీపీ నేతలు పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, అరుణ్ కుమార్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, కారుమూరి నాగేశ్వరరావు,

మిగతా 6 లో

## ఆంధ్రప్రదేశ్‌కి
# వాయుగుండం ముప్పు..



**అమరావతి, అక్టోబరు 22:- లక్ష్యం న్యూస్** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రానున్న 12 గంటల్లో వాయుగుండంగా బలపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ఏపీ ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ వాయుగుండం ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర తీరాల వైపు కదులుతున్న నేపథ్యంలో ఏపీ లోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులతో బుధవారం నాడు ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ విషయం పై మంత్రి అనిత మాట్లాడుతూ, వాయుగుండం ప్రభావంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "అత్యవసరమైతే తప్ప ఎవరూ ప్రయాణాలు చేయవద్దు. ప్రాణనష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం" అని ఆమె స్పష్టం చేశారు. సహాయక చర్యల కోసం జాతీయ, రాష్ట్ర విపత్తు స్పందన దళాలు (ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్), పోలీసు, అగ్నిమాపక సిబ్బందిని సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లను 24 గంటలూ పనిచేసేలా చూడాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులపై హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర సహాయం కోసం ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్లను అందుబాటులోకి తెచ్చిందని, ప్రజలు 112, 1070, లేదా 18004250101 నెంబర్లను సంప్రదించాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు

## అమిత్ షాకు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ ,పవన్ కల్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు



మిగతా 6 లో

**అమరావతి, అక్టోబరు 22:- లక్ష్యం న్యూస్** భారతీయ జనతా పార్టీ అగ్రనేత, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా జన్మదినం సందర్భంగా బుధవారం నాడు దేశవ్యాప్తంగా ప్రముఖుల నుంచి ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా అమిత్ షాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల వేదికగా పవన్ కల్యాణ్ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ సేవలో ఆయన ఎల్లప్పుడూ అచంచలంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేస్తూ.. "గౌరవనీయులైన హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. వాస్తవాలు, స్పష్టత, దృఢ నిబద్ధతతో పార్లమెంటులో ప్రభావవంతమైన స్వరంతో ప్రతిపక్ష ప్రశ్నలకు సమాధానమిచ్చే మీ సామర్థ్యం నిజమైన రాజనీతిజ్ఞుడి లక్షణం" అని కొనియాడారు. "ఈ ప్రత్యేకమైన రోజున అమిత్ షా గారికి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, ధైర్యం ప్రసాదించమని శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నాను. దేశ సేవలో ఆయన ఎల్లప్పుడూ అచంచలంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను'

# ఆక్వా రంగ అభివృద్ధికి మంత్రి లోకేష్ కృషి అభినందనీయం

- ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం ఏపీ రైతులకు కొత్త అవకాశాలకు నాంది
- ఏపీ ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపు, ఎగుమతులకు మంత్రి లోకేష్ ప్రాధాన్యం
- అమెరికా అధిక సుంకాల నేపథ్యంలో కొత్త అంతర్జాతీయ మార్కెట్లు అన్వేషించే లోకేష్ దృష్టి ప్రశంసనీయం
- ఆస్ట్రేలియాలో ఏపీ ఆక్వా రైతుల అభివృద్ధి దిశగా మంత్రి లోకేష్ ఆలోచనలకు మంత్రి అచ్చెన్నాయుడు అభినందనలు

**అమరావతి, అక్టోబర్ 22: లక్ష్యం న్యూస్** రాష్ట్ర ఆక్వా రంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు మంత్రి నారా లోకేష్ గారు చేస్తున్న కృషి అభినందనీయం అని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు. ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం కొత్త అవకాశాలకు నాంది కానుందని ఆయన అన్నారు. అమెరికా విధించిన అధిక సుంకాల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఏపీ ఆక్వా



మిగతా 6 లో

ఉత్పత్తులకు కొత్త మార్కెట్లు కల్పించాలనే లోకేష్ దూరదృష్టి ప్రశంసనీయం అని మంత్రి

# పెట్టుబడుల ఆకర్షణలో రాష్ట్రం ప్రపంచానికే మార్గదర్శిగా నిలుస్తోంది మాజీమంత్రి ప్రత్తిపాటి.

- విద్యార్థులు గెలుపుఓటముల్నిసమానంగా స్వీకరించి, జీవితంలో బాగా రాణించాలి : ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు విశ్వసనీయత, నిబద్ధతే ఏపీకి బలం : ప్రత్తిపాటి.
- యడ్లపాడు మండలం సొలసలో పలు అభివృద్ధి పనులు, డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు








**యడ్లపాడుఅక్టోబర్ 22 లక్ష్యం న్యూస్**

విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరి కోసం ఉద్యోగాలు ఎదురుచూసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించే దిశగా విశ్రాంతి లేకుండా పనిచేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. యడ్లపాడు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు గ్రామస్తులతో కలిసి పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. గ్రామంలో రూ.40లక్షలతో నిర్మించిన కల్వర్టు, పాఠశాల ప్రహరీ, సీసీ రోడ్లను ప్రారంభించిన అనంతరం స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్నాడు డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన నేతలు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**కూటమిప్రభుత్వ సుస్థిర పాలన.. చంద్రబాబు విశ్వసనీయత..సమర్థత వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు.**

దేశంలో పెట్టుబడులు, పరిశ్రమలు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు, కంపెనీల యజమానులకు ముందుగా నేడు రాష్ట్రమే గుర్తొస్తోందని, అందుకు కారణం కూటమిప్రభుత్వ సుస్థిర పాలన, పారదర్శక విధానాలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్సే కారణమని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల సంతోషం.. రాష్ట్ర ప్రగతే లక్ష్యంగా ముఖ్యమంత్రి పడుతున్న కష్టాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. చంద్రబాబుపై ఉన్న నమ్మకం, విశ్వసనీయత, నిబద్ధత వల్లే ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల ఆకర్షణలో ప్రపంచానికే మార్గదర్శిగా నిలుస్తోందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పల్లెల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 13వేలకు పైగా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, పల్లెపండుగకు శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి అన్నారు.

**ఉత్తమ విద్యాబోధనతో రాష్ట్ర విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలన్నదే లోకేశ్ తాపత్రయం..**

గత పాలకుల నిర్లక్ష్యంతో పూర్తిగా నిర్వీర్యమైన రాష్ట్ర విద్యారంగాన్ని తన సమర్థత.. ఆలోచనా విధానంతో లోకేశ్ సరిదిద్దుతున్నాడన్నారు. సకాలంలో పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్నభోజనం, మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయుల నియామకంతో విద్యార్థులు ఉత్తమ విద్యాబోధనతో మెరుగైన ఫలితాలు పొంది ఉన్నత స్థానాలకు లోకేశ్ తాపత్రయమన్నారు. రైతు, పేదకుటుంబాల నుంచి వచ్చిన ప్రతి విద్యార్థికి ఉన్నతమైన భవిష్యత్ అందించాలన్నదే కూటమిప్రభుత్వ లక్ష్యమన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో కూటమిప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోందని, సంక్షేమ పథకాలు అందించడంలో దేశానికే తలమానికంగా నిలిచిందని ప్రత్తిపాటి అన్నారు.

**ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాల్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఎదగాలి : ఎంపీ లావు**

విద్యార్థులు, యువత గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, ఓటమిని గెలుపుగా మలుచుకోవడంలోనే అసలైన లక్ష్యసాధన ఉంటుందని ఎంపీ లావు కృష్ణదేవరాయలు తెలిపారు. జీవితంలో రాణించాలంటే విద్యార్థులు పరిణితితో ఆలోచించాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని తమ లక్ష్యాల సాధన దిశగా విద్యార్థినీ, విద్యార్థులు ఎదగాలన్నారు. తాము చదువుకుంటేనే తమ జీవితాలు, కుటుంబాలు బాగుంటాయనే నిజాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. రాష్ట్రంలోని అవకాశాలు, వనరుల సద్వినియోగం కోసం విరివిగా పెట్టుబడులు వస్తున్నాయని, విద్యార్థులు విద్యాభ్యాసం పూర్తిచేసుకునే నాటికి మంచి ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయని కృష్ణదేవరాయలు తెలిపారు.

కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, కుర్రా రత్తయ్య, మద్దినేని సుబ్బారావు, పోపూరి వెంకయ్య, మద్దూరి శ్రీనివాస రెడ్డి, ముద్దన నాగేశ్వరరావు, జగన్ మోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, ఎమ్మార్వో జె విజయశ్రీ, ఎంపిడివో హేమలత దేవి, పంచాయతీ డి.ఈ, అధికారులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధినిఓర్వలేనిజగన్ నివైసీపీనిరాష్ట్రం నుంచి తరిమికొట్టాలి : ప్రత్తిపాటి.




- మోదీ, చంద్రబాబు, పవన్, లోకేశ్ మంచికోసం, రాష్ట్రాభివృద్ధికోసం ఆరాటపడుతుంటే జగన్ భరించలేకపోతున్నాడు,
- శారదా హైస్కూల్లో రూ.42 లక్షలతో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ రూమ్ ను ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట అక్టోబర్ 22 లక్ష్యం న్యూస్**

రాష్ట్ర విద్యారంగంలో లోకేశ్ విప్లవాత్మక సంస్కరణలు అమలు చేస్తున్నారని, ధైర్యంగా పట్టుదలతో విద్యార్థుల భవిష్యత్ కోసం నూతన ఆలోచనలు చేస్తున్న ఘనత మంత్రి లోకేశ్ కే దక్కుతుందని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటిపుల్లారావు తెలిపారు. పట్టణంలోని శారదా హైస్కూల్లో రూ.42 లక్షలతో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని ప్రత్తిపాటి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.


**మంచిని ఓర్వలేని జగన్, వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టాల్సిన సమయం వచ్చింది**

రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరుగుతుంటే ఓర్వలేని స్థితిలో ఉన్నాడని, మోదీ, చంద్రబాబు పవన్,, లోకేశ్ లు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తుంటే వైసీపీ దుష్ప్రచారం చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. రాజకీయనాయకులు ఎవరైనా గెలుపోటములను పట్టించుకోకుండా, అధికారంలో ఉన్నవారికి పాలనాపరమైన సూచనలు, సలహాలు ఇస్తుంటారని, కానీ జగన్ వైఖరి అందుకు పూర్తి విరుద్ధంగా ఉందని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. పెట్టుబడిదారులకు తప్పుడు సమాచారమిస్తూ మెయిల్స్ పెడుతూ విషప్రచారం చేస్తున్న జగన్ తీరుని రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ హర్షించరన్నారు. పవన్ కల్యాణ్ చెప్పినట్టుగా కూటమిప్రభుత్వం తప్పకుండా 15 ఏళ్లు అధికారంలో ఉంటుందన్న ప్రత్తిపాటి, ప్రజల్ని ఏమార్చి అధికారంలోకి రావాలంటున్న జగన్ ఆశలు అడియాసలే అవుతాయన్నారు. జగన్ ను రాష్ట్రం నుంచి తరిమికొట్టినప్పుడే ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరతాయని, వారి బిడ్డల భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందన్నారు.

**ఎన్.ఆర్.ఐ గోరంట్ల వాసు దాతృత్వం విద్యార్థులకు వరం..**

దాతల సహకారంతో విద్యార్థులకు సౌకర్యాలు సమకూరడం సంతోషించాల్సిన విషయమని, ఎన్.ఆర్.ఐ గోరంట్ల వాసు రూ.లక్షతో శారదా హైస్కూల్ విద్యార్థులకు అవసరమైన బోధనా ఉపకరణాలు అందచేశారని ప్రత్తిపాటి చెప్పారు.ఈ ఒక్క పాఠశాలకే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా 130 పాఠశాలలకు వాసు ఉపకరణాలు అందించారని, ఆయన దాతృత్వం విద్యార్థులకు వరమని ప్రత్తిపాటి చెప్పారు. సీ.ఎస్.ఆర్ నిధులతో వాసు లాంటి దాతలు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని, పీ-4 లో భాగస్వాములై పేదల కుటుంబాలను ఆదుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మాద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, డిఇ అబ్దుల్ రహీమ్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షులు షేక్ మునీర్, వార్డు నాయకులు గెరా రాము, పిల్లి లెనిన్, గట్టుపల్లి మాణిక్యారావు, కూటమి ముఖ్య నాయకులు, పాఠశాల చైర్మన్, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గవరపు అంకమ్మరావు కుమార్తెను ఆశీర్వదించిన ప్రత్తిపాటి కుటుంబ సభ్యులు




**చిలకలూరిపేట అక్టోబర్ 22 లక్ష్యం న్యూస్**

పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్ నందు ప్రముఖ వ్యాపారవేత్త, శివస్వాతి టెక్సటైల్స్ డైరెక్టర్ బొగ్గవరపు అంకమ్మరావు కుమార్తె హల్ది ( పసుపు ) వేడుక జరుగుచుండగా ఆ వేడుకకుమాజీ మంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు,వారి సతీమణి వెంకటకుమారి, వారి కుమార్తె డాక్టర్ స్వాతి హాజరై, ఆ పెండ్లి కుమార్తెను ఆశీర్వదించరు. ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గంలోని వివిధ హెూదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జూదం ఆడుతున్న తొమ్మిది మంది దుండగులను పట్టుకున్న కొల్లిపర పోలీసులు



**కొల్లిపర అక్టోబర్ 22 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని వల్లభాపురం గ్రామ శివారులో ఈరోజు పేకాట స్థావరంపై కొల్లిపర పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. విశ్వసనీయ వర్గాల సమాచారంతో ఈ దాడులు నిర్వహించడం జరిగింది. వల్లభాపురం గ్రామ శివారులో పేకాట, బిళ్లాటలు జరుగుతున్నాయని సమాచారం అందుకున్న ఎస్సై పి కోటేశ్వరరావు తన సిబ్బందితో వెళ్లి ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడులలో పేకాట, బిళ్ళాటలు నిర్వహిస్తున్నటువంటి 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.4,650 లు నగదు, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. తదనంతరం ఎస్సై పి కోటేశ్వరరావు మాట్లాడుతూ మండల పరిధి గ్రామాలలో పేకాట, కోడి పందాలు, జూదం, బిళ్ళఆటలు, గంజాయి లాంటి వగైరా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఊరుకునేది లేదని ఎస్సై పి కోటేశ్వరరావు తెలిపారు.

# కిసర టోల్గెట్ వద్ద ట్రాఫిక్ సరిచేయండి




**లక్ష్యం న్యూస్ కంచికచర్ల**

కంచికచర్ల మండలం కిసర గ్రామ టోల్గెట్ వద్ద రహదారి కి రాకపోకలు అంతరాయం కలిగించేవిధంగా భారీవాహనాల నిలుపుదల చేస్తున్నా కానీ స్పందించని హైవే హదరిటి సిబ్బంది. టీ, టిఫెన్ల్ చేయటానికి వాహనదారులుఎక్కడ పడితే అక్కడే నిలుపుదల చేస్తన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించే విదంగా లేకుండా చూడాలని వాహన దారులు, స్థానికులు కోరుతున్నారు.

# అనారోగ్యంతో మరణించిన వారికి పార్టీ నాయకులు తమవంతు ఆర్థిక సాయం



**కొల్లిపర అక్టోబర్ 22 (లక్ష్యం న్యూస్)**

కొల్లిపర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి సీనియర్ నాయకురాలు కొల్లిపర రాజారావు అనారోగ్యం కారణాల వల్ల మృతి చెందారు. విషయం తెలుసుకున్న భీమవరపులంక కోటి రెడ్డి రాజారావు కుటుంబానికి తమ వంతు సాయంగా 5000 రూపాయలు ఇవ్వటం జరిగింది. వీరి తరుపున కిరణ్, షేక్ రఫీ, వీ.బసవయ్య, కేసన పోతురాజు, ఎన్ ఆర్ ఐ వెంకట్ తదితరులు కలిసి సుబ్రహ్మణ్యం కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసారు.

# అభివృద్ధి పదం లో నందిగామ



**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అడుగు జాడల్లో తంగిరాల సౌమ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిసరాలపరిశుభ్రత పచ్చదనం క్లీన్ అండ్ గ్రీన్ శరవేగంగా వంద పడకల ఆసుపత్రి**

**లక్ష్యం న్యూస్**

నందిగామ నియోజకవర్గ ఎం, ఎల్, ఏ గాపదవీ బాధ్యత లు చేపట్టిన తంగిరాలసౌమ్య క్లిన్( పరిశు భ్ర) నందిగామదిశగా అడుగులు. మంచినీటివ్యవస్థ, సైడ్ కాలువలు, డ్రైన్లు పై ప్రత్యేక దృష్టి పెట్టారు నందిగామ కు పట్టిన భూజు దులిపేపనిలో నిమగ్నం లో ఉన్నారటానికి వేరే నిదర్శనము అవసరం లేదంటున్నా నందిగామ పట్టణ ప్రజలు.

# సాక్షి విలేకరి వెంకటేశ్వరరెడ్డి కన్నుమూత



**మంగళగిరి అక్టోబర్ 22 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరి రూరల్ సాక్షి దినపత్రిక విలేకరి ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి (48) మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటేశ్వరరెడ్డి మంగళగిరి లోని బ్యాంకు కాలనీలో గల తన నివాసంలోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆయన తన ఇంట్లో తీవ్ర అస్వస్థతకు దీంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హుటాహుటీన ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. వెంకటేశ్వరరెడ్డి మృతి పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. ఆయన కుటుంబ సభ్యులకు కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రేషన్ పంపిణీలో పెద్ద మార్పులు నూతక్కి సురేష్ బాబు




**లక్ష్యం న్యూస్ నందిగామ**

రేషన్ పంపిణీలో పెద్ద మార్పులు రాబోతున్నాయి. బియ్యంతో పాటు రాగి, జొన్న, సజ్జలు, కొర్రలు కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రేషన్ షాపులు మినీ మాల్స్ గా మారనున్నాయని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఇకపై ఉదయం 8 నుండి 12 వరకు, సాయంత్రం 4 నుండి 8 వరకు షాపులు అందుబాటులో ఉంటాయి. అలాగే 65 ఏళ్ల పైబడిన వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే సరుకులు చేరే విధంగా సదుపాయం కల్పించనున్నారు. ఇక కార్డ్ హోల్డర్లు సమీపంలోని ఏ రేషన్ షాపులో నైనా సరుకు తీసుకునే పోర్టబిలిటీ సదుపాయమూ అందుబాటులోకి రానుంది.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
గురువారం 23-10-2025

## మెగా జాబ్ మేళాకు వెల్లువెత్తిన మైనారిటీ యువత



**గుంటూరు అక్టోబర్ 22 లక్ష్యం ప్రతినిధి**

బ్రైట్ హారిజన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరులో మెగా జాబ్ మేళా నిర్వహించారు. పట్టాభిపురం మౌలానా అబుల్ కలాం ఆజాద్ షాదీఖానా లో ఏర్పాటుచేసిన జాబ్ మేళాను రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ షరీఫ్, ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. దాదాపుగా 50 కంపెనీలు హాజరై 1500 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా షరీఫ్, నసీర్ మాట్లాడారు. నిరుద్యోగ యువతకి పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం తోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ఉద్యోగాల కల్పనకు కృషి చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రైట్ హారిజన్స్ ఫౌండేషన్ ప్రతినిధి మొహియుద్దీన్, షార్ప్ ఫౌండేషన్ ప్రతినిధి బాజి, మెడికల్ అసోసియేషన్ ప్రతినిధి సలీం తదితరులు పాల్గొన్నారు.

### గుంటూరు లో భారీ వర్షం

## అప్రమత్తంగా ఉండాలన్న కలెక్టర్



**గుంటూరు అక్టోబర్ 22 లక్ష్యం ప్రతినిది**

బుధవారం మధ్యాహ్నం సమయంలో ఉన్నట్టుండి నల్లటి మేఘాలు పట్టి మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఉరుములతో కూడిన వర్షం పడింది ఇది ఇలా ఉండగ. జిల్లాలో వర్షాలు మేరకు జిల్లా అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. రెవిన్యూ అధికారులతో బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవసరం మేరకు సురక్షితప్రాంతాలకుతరలించాలన్నారు. పంటలు రక్షించుకునే విధంగా రైతులకు తగు సూచనలు జారీ చేయాలన్నారు. చెరువులు, వాగులు, నదులు వాటి ప్రవాహం ఆధారంగా దాటుటకు,ఈదుటకుప్రయత్నించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి.

## నందిగామ కమ్మ హాస్టల్లో మెగా రక్త దానశిబిరం



**లక్ష్యం న్యూస్ నందిగామ**

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం జరుగుతుంది అని నందిగామ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్ర చైర్మన్ వేపురి నాగేశ్వరరావు అన్నారు ఈ కారిక్రమానికి కుల మతాలకు అతీతంగా. వయసు తో పనిలేకుండా ఆరోగ్యవంతులుఎవరయినా రక్తదానం చెయ్యొచ్చు అని పిలుపునిచ్చారు. రక్తదానం వలన ఎంతో మంది ప్రాణాలను కాపాడుకోవచ్చు నని అన్నారు ముఖ్యంగా యువత ఇటువంటి కారిక్రమానికి హాజరు తప్పక అవ్వాలని ఈ సందర్భంగా కోరారు.

## వీరులపాడు మండల పాస్టర్స్ ఫెలోషిప్ సేవకుల సమావేశం



**లక్ష్యం న్యూస్ వీరులపాడు**

పాస్టర్ యన్ అబ్రాహాము csi చర్చి తాటిగుమ్మి లో జరిగింది. ఈ సభలో ప్రసంగీకులు పాస్టర్ కె శాలేం దేవుని వాక్యాన్ని అందిచారు, అనంతరం పాస్టర్ యేసుదాస్ గారు సేవకులూ నూద్దేశించి ప్రసగం అందించారు. మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ మంద స్వామి దాస్ మాట్లాడుతూ ప్రభుత్వం కొరకు దేశ రాష్ట్ర క్షేమము కొరకు ప్రత్యేకంగా ప్రార్థనా చేశారు. వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ బి యస్ పౌల్ మాట్లాడుతూ పాస్టర్స్ క్రీస్తు ప్రేమను ప్రకటించుటలో సమాజానికి మాదిరిగా ఉండాలని సమాజసేవ ఎక్కువగా చేయాలని కోరారు. పాస్టర్స్ అందరూ ఐక్యంగా ఉండాలని కోరారు. .. ఈ సమావేశంలో ,పాస్టర్ పత్తిపాటి ఆశీర్వాదం సెక్రెటరీ, ఇజ్రాయెల్,పాస్టర్, డేవిడ్,అబ్రహాము, ఎన్ ,శాంసన్, ఇజ్రాయెల్, రాజేంద్ర, పి సీయోను కుమార్ తదితర పాస్టర్స్ పెద్ద ఎత్తున పాలు పొంది ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## ఈనెల 24 నుండి మన కోసం, మన ఎమ్మెల్యే ,మన మంచి ప్రభుత్వం ప్రారంభం



**గుంటూరు అక్టోబర్ 22 లక్ష్యం ప్రతినిధి**

సూపర్ సిక్స్, సూపర్ జీఎస్టీ పథకాలతో రాష్ట్రం ప్రగతి పదంలో నడవడానికి సీఎం చంద్రబాబు విశేష కృషి సాగిస్తున్నారని ప్రతిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు .బుధవారం ప్రతిపాడు నియోజకవర్గ నాయకులతో కలిసి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన, మనకోసం ,మన ఎమ్మెల్యే, మన మంచి ప్రభుత్వం పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం రామాంజనేయులు మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గ ప్రగతి లక్ష్యంగా ఈనెల 24 నుండి ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్టు ఆయన వెల్లడించారు. తొలుత గుంటూరు పరిధిలోని ప్రతిపాడు నియోజకవర్గంలో ఈ కార్యక్రమం ఆరంభమవుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేయడం ,సూపర్ జీఎస్టీ ప్రయోజనాలను తెలియజెప్పడం, నియోజకవర్గ అభివృద్ధికి, సంక్షేమానికి తీసుకున్న చర్యలను వివరించడం ఈ పథకం యొక్క లక్ష్యం అన్నారు. ప్రతి ప్రాంతానికి వెళ్లి సీఎం చంద్రబాబు అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు అందించేందుకు మార్గం చూపిస్తామన్నారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు కోటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పేదల చెంతకు చేర్చడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే రామాంజనేయులు ప్రకటించారు.అమృత్ టు పథకం కింద గోరంట్ల వాటర్ ప్రాజెక్టును పూర్తి చేసి పరిసర ప్రాంత ప్రజల దాహార్తి తీర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే ప్రతిపాడులో అభివృద్ధి పనులు అన్నిటిని కూడా పలువురి కాంట్రాక్టర్లకు లభించేలా చర్యలు తీసుకోమని కమిషనర్ను కోరమన్నారు. ప్రతిపాడు పరిసర ప్రాంతాల్లో 250 ఎకరాల్లో ఎకనామిక్ జూన్ ఏర్పాటుకు కృషి సాగిస్తున్నట్లు ప్రతిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు వివరించారు.

## రాయవరంలో పంట పొలాల పరిశీలన

### కీటకాల నివారణపై రైతులకు శాస్త్రవేత్త సూచనలు

**మాచర్ల (రూరల్): లక్ష్యం న్యూస్)**

జిల్లా వ్యవసాయ సలహా మరియు సాంకేతిక కేంద్రాల నుంచి వ్యవసాయ శాస్త్రవేత్త ఎం. నగేష్ బుధవారం మాచర్ల మండలం రాయవరం గ్రామంలోని ప్రత్తి, మిరప పంట పొలాలను సందర్శించారు. ప్రస్తుతం పంటలను ఆశిస్తున్న తెగుళ్ల ఉధృతిని, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన రైతులకు వివరించారు.

### పత్తిలో పురుగుల నివారణ ఇలా...

శాస్త్రవేత్త నగేష్ మాట్లాడుతూ... గులాబి రంగు పురుగు ఉధృతిని తగ్గించడానికి రైతులు ఎకరానికి 20 చొప్పున ఫెరమోన్ ట్రాప్స్‌ను తప్పక ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పత్తిలో తెల్లదోమ నివారణకు లీటరు నీటికి 1.25 గ్రాముల డైఫెన్తురియన్, పచ్చదోమ నివారణకు లీటరు నీటికి 2 మి.లీ ఫిప్రోనిల్, అలాగే పిండి నల్లి నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ ప్రొఫెనోఫాస్ కలిపి పిచికారీ చేయాలని రైతులకు తెలియజేశారు. పంటలకు వచ్చే తెగుళ్ల విషయంలో ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రాలను సంప్రదించి, సలహాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల సహాయ వ్యవసాయ సంచాలకులు వి. జగదీశ్వర రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. మార్కండేయులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది జి. ప్రతాప్ కుమార్, యం. శివా నాయక్, బి. అంజి నాయక్, మరియు



రాయవరం గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య సంరక్షణకు అనుగుణంగా.. ఫుడ్ సేఫ్టీ విభాగం బలోపేతానికి కృషి::రఘురామ కృష్ణరాజు







- సిబ్బంది కొరతను అధిగమించి సేవలను మరింత విస్తృతం చేస్తాం
- మీడియాతో శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ చైర్మన్ రఘురామ కృష్ణరాజు, సభ్యులు
- త్వరలోనే విశాఖపట్టణం ప్రాంతీయ లేబొరేటరీని అందుబాటులోకి తెస్తామని వెల్లడి

**విశాఖపట్టణం,లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 22**

ప్రజారోగ్య సంరక్షణకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేయడానికి శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ కృషి చేస్తుందని ఆ కమిటీ చైర్మన్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు పేర్కొన్నారు. విశాఖపట్టణం జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలులో అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించిన అనంతరం వారంతా వీసీ హాలులో మీడియాతో మాట్లాడారు. అధికారులతో చర్చించిన అంశాలను వెల్లడించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేయడంపై సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాలను శాసనసభ స్పీకర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు, ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ) ప్రమాణాలను పెంచేందుకు ఉద్దేశించిన రెండు కీలక అంశాలపై పిటిషన్స్ కమిటీ ఈ రోజు అధికారులతో సుదీర్ఘంగా చర్చించిందని గుర్తు చేశారు. ఫుడ్ సేఫ్టీని బలోపేతం చేసి రాష్ట్ర ర్యాంకు మెరుగు కోసం కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఫుడ్ సేఫ్టీ విభాగంలో సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని, రాష్ట్ర స్థాయిలో 500 మంది ఉద్యోగులు అవసరమైతే, ప్రస్తుతం కేవలం 25% సిబ్బంది మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత నాలుగు ల్యాబరేటరీలు ఇంకా పూర్తిస్థాయిలో పనిచేయడం లేదని, వాటిని యుద్ధ ప్రాతిపదికన ఆపరేషన్ లోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. మంచినీరు, పాల ఉత్పత్తుల కల్తీని పరీక్షించేందుకు ల్యాబ్ సదుపాయాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఫుడ్ సేఫ్టీ ఇండెక్స్ లో ప్రస్తుతం దేశంలో 29వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని వచ్చే ఏడాది కనీసం 15వ స్థానానికి, ఆపై టాప్ 5 లోకి తీసుకురావాలని కమిటీ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. తక్షణ చర్యల్లో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న అర్హత కలిగిన వారిని ఈ విభాగంలోకి తీసుకోవడం, ఖాళీల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయడంపై సమావేశంలో చర్చించామన్నారు. రాబోయే వారం పది రోజుల్లో అధికారులు సమర్పించే డీటెయిల్డ్ ప్రపోజల్ ను స్పీకర్‌కు ఇచ్చి, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. హీమోఫీలియా అనే సమస్యతో బాధపడుతున్న కొద్దిమందికి చికిత్స అందించడంలో ఇబ్బందులు గుర్తించామని, ఈ చికిత్సను డేకేర్లోకి తీసుకురావడం, కేజీహెచ్ లో వసతులను మెరుగుపరచడంపై చర్చ జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటి సుమారు రూ.50వేలలు విలువ చేసే ఆర్.8, ఆర్.9 ఇంజెక్షన్లు, మోనో క్లోనల్ యాంటీబయోటిక్స్ ను ఉచితంగా అందిస్తున్నందున, వాటిని సమర్థవంతంగా నిర్వహించడంపై కేజీహెచ్ సూపరింటెండెంట్, డాక్టర్లతో చర్చించి తగిన ఆదేశాలిచ్చినట్లు చైర్మన్ వివరించారు. నవంబర్ మొదటి వారంలో విశాఖపట్నంలో మొట్టమొదటి రీజనల్ ఫుడ్ ల్యాబరేటరీ ప్రారంభం కానుందని, స్టాఫ్ రిక్రూట్‌మెంట్ గురించి కలెక్టర్‌తో మాట్లాడామని, విశాఖపట్నం అంతర్జాతీయ వేదికగా అభివృద్ధి చెందుతున్నందున, ఆ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి పిటిషన్స్ కమిటీ సమావేశాలు విశాఖపట్నంలోనే నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఆహార కల్తీ నివారణ, ఫుడ్ సేఫ్టీని బలోపేతం చేయడంపై మీడియా వర్గాలు కూడా తమ అమూల్యమైన అభిప్రాయాలను, సూచనలను కమిటీ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కూడా తమ పరిధిలో చర్చించిన అంశాలను మీడియాకు వివరించారు. అనంతరం వారంతా కలిసి ఫుడ్ సేఫ్టీకి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.సమావేశంలో కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం.. సురక్షితమైన తాగునీరు అందాలి





- అధికారులకు శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ చైర్మన్ రఘురామ కృష్ణరాజు ఆదేశాలు
- విశాఖపట్టణం కలెక్టర్ తో కలిసి వివిధ అంశాలపై చర్చించిన ఫిర్యాదుల కమిటీ చైర్మన్, సభ్యులు

**విశాఖపట్టణం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 22**

ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం.. సురక్షితమైన తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ చైర్మన్, డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణరాజు ఆదేశించారు. ప్రజల ఆరోగ్యపై ప్రభావం లేని విధంగా అధికారులు తమ బాధ్యతలను నిర్వర్తించాలని, కల్తీలేని ఆహారం అందించాల్సిన నైతిక బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని పేర్కొన్నారు. అలాగే హీమోఫీలియా వ్యాధిగ్రస్తులను ప్రత్యేకంగా పరిగణించి మెరుగైన రీతిలో వైద్య సేవలను అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు. వివిధ ఫిర్యాదుల పరిశీలనలో భాగంగా శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ బుధవారం జిల్లాలో పర్యటించింది. చైర్మన్ రఘురామ కృష్ణరాజుతో పాటు, సభ్యులు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, కొణతాల రామకృష్ణ హాజరై జిల్లా కలెక్టర్ తో కలిసి కలెక్టరేట్ మీటింగు హాలులో వివిధ అంశాలపై సమీక్షించారు. ముందుగా వైద్యారోగ్య శాఖ పరిధిలోని అంశాలపై సమీక్షించిన కమిటీ వివిధ అంశాలపై వైద్యాధికారులను ఆరా తీసింది. ఈ క్రమంలో కేజీహెచ్ లో హీమోఫీలియా వ్యాధిగ్రస్తులకు అందుతున్న సేవలు, ధృవీకరణ పత్రాలు అందజేత, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం చేపడుతున్న చర్యలు, ఎన్టీఆర్ వైద్య సేవలపై కేజీహెచ్ సూపరింటెండెంట్ ఐ. వాణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిటీకి వివరించారు. దీనిపై స్పందించిన కమిటీ సభ్యులు పలు



సూచనలు చేశారు. సలహాలు అందించారు. హీమోఫీలియాతో వస్తున్న వారికి స్లాట్ల ప్రకారం కాకుండా తక్షణ సాయం అందించాలని సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే అందిస్తున్న రూ.48 వేలకు తగ్గట్లుగా మందులు అందజేయాలన్నారు. ఇన్ పేషెంట్ కేటగిరీలోనే కాకుండా డేకేర్ కేటగిరీలో కూడా హీమోఫీలియా వ్యాధిగ్రస్తులకు వైద్య సహాయం అందించాలని చైర్మన్ ఆదేశించారు. భౌతిక అంగవైకల్యం కలిగిన వారి మాదిరిగానే వీరికి కూడా అంగవైకల్య ధృవీకరణ పత్రాలు అందించేందుకు ఉన్నత స్థాయిలో చర్చించి చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ డిప్యూటీ సెక్రటరీ శోభికను చైర్మన్ ఆదేశించారు. రెండు నెలల్లో దీనిపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఆమె వెల్లడించారు. అనకాపల్లి జిల్లాలోని 53 కేసులు ఉన్నాయని వారికి సకాలంలో అన్ని రకాల వైద్యసేవలు అందుతున్నాయని సంబంధిత అధికారులు వివరించారు.

### ప్రజలకు కల్తీలేని ఆహారం అందించాలి... తనిఖీలు విస్తృతం చేయాలి

ఫుడ్ సేఫ్టీ విభాగంలో జరిగే కార్యకలాపాలు, చేపడుతున్న చర్యలపై సమీక్షించిన కమిటీ వివిధ అంశాలను సమావేశంలో ప్రస్తావించింది. స్టార్ హోటల్ నుంచి వీధిలో ఉండే చిన్నచిన్న హోటళ్ల వరకు అన్నింటా ఆహారం కల్తీ జరుగుతున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని కమిటీ సభ్యులంతా అధికారుల మందు ప్రస్తావించారు. ఇలాంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని సభ్యులు సూచించారు. చైర్మన్ మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ అధికారులు అప్రమత్తంగా ఉంటే ప్రజల ఆరోగ్యానికి భరోసా ఉంటుందని, వారికి మంచి ఆహారం, తాగునీరు అందుతాయని అభిప్రాయపడ్డారు. ఇటీవల కురుపాం వసతి గృహంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టాలని, విరివిగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలలో కలర్స్ వాడకుండా చర్యలు తీసుకోవాలని, చికెన్, మటన్ దుకాణాల్లో కూడా తనిఖీలు చేపట్టాలని చెప్పారు. నాణ్యమైన ఆహారం అందరికీ అందేలా చర్యలు చేపట్టాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. సిబ్బంది కొరత ఉందని ఫుడ్ సేఫ్టీ అధికారులు కమిటీ ముందు ప్రస్తావించగా.. స్పందించిన చైర్మన్ సచివాలయంలో తగిన విద్యార్హతలు ఉన్నవారిని ఉపయోగించుకునేందుకు, సంబంధిత రంగంలో ఉన్నత చదువులు చదివిని వారిని తాత్కాలిక పద్ధతిలో వినియోగించుకునేందుకు జిల్లా కలెక్టర్ ద్వారా నివేదించాలని, దాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. సమావేశంలో చర్చించిన అంశాలను ప్రభుత్వానికి నివేదిస్తామని, సకాలంలో ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని చైర్మన్ రఘురామ కృష్ణరాజు పేర్కొన్నారు. ఇక నుంచి మూడు నెలలకొకసారి విశాఖపట్టణం వేదికగా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.సమావేశంలో కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, శాసన సభ డిప్యూటీ సెక్రటరీ కె. రాజాకుమార్, వైద్యారోగ్య శాఖ డిప్యూటీ స్పీకర్ ఎస్. శోభిత, విశాఖ, అనకాపల్లి జిల్లాల ఫుడ్ సేఫ్టీ విభాగ అధికారులు, వైద్యారోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుండిమెడ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**మంగళగిరి అక్టోబర్ 22 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంత్రి నారా లోకేష్ చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును టీడీపీ నాయకులు బుధవారం లబ్ధిదారునికి అందజేశారు. గుండి మెడ గ్రామానికి చెందిన గోనుగుంట్ల కుమారస్వామి కి రూ. 41,048 విలువైన చెక్కును లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందజేశారు. చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చెక్కుని అందజేసిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, నామతోటి రాంబాబు ఉన్నారు



# ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవుడైన శ్రీ శ్రీశ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న: తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి



**సింహాచలం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 22::** ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవుడైన శ్రీశ్రీశ్రీ వరహా లక్ష్మీనరసింహస్వామి సింహాచలం లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి గౌరవనీయులైన శ్రీ జస్టిస్ ఇ.వి. వేణుగోపాల్ దంపతులు ఈ రోజు సింహగిరి శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామివారినీ దర్శించుకున్నారు. స్వామివారి దర్శనార్థం దేవస్థానానికి విచ్చేసిన జస్టిస్ ని ఆలయ పర్యవేక్షణాధికారి కె. వెంకటేశ్వరరావు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, దేవస్థానం పి.ఆర్.ఓ నాయుడు సాదరంగా ఆహ్వానించి, ఆలయ ప్రాంగణంలో స్వాగతం పలికారు. తరువాత జస్టిస్ తన జీవిత భాగస్వామితో కలిసి స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కృపా కటాక్షాలందుకోవడంలో భాగంగా వేద పండితులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా దేవస్థానం తరఫున గౌరవనీయ న్యాయమూర్తి దంపతులను స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి, శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రసాదాలను అందజేశారు.

# వెల్దుర్తి కి ఈనెల 27న చంద్రబాబు రాక



**వెల్దుర్తి : అక్టోబర్ 22 బుధవారం ( లక్ష్యం న్యూస్)**

మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు జూలకంటి గౌతమ్ రెడ్డి వివాహ మహోత్సవ రిసెప్షన్ వేడుకల్లో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానునట్లు తెలుస్తుంది. ఈ నెల 27న స్థానిక టిటిడి కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో గౌతమ్ రెడ్డి వివాహ మహోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి చంద్రబాబు హాజరుకానున్నట్లు సీఎంవో కార్యాలయం నుంచి బుధవారం అధికారికంగా షెడ్యూలు విడుదల కావడంతో, టూర్ కు సంబంధించిన ఏర్పాట్లను టిడిపి శ్రేణులు ముమ్మరం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# మెగా బ్లడ్ క్యాంప్ విజయవంతం

**సమాజ సేవకులు మోపర్తి జాన్ జన్మదిన సందర్భంగా 200 మంది యువత రక్తదానం .**

**హర్షం వ్యక్తం చేసిన బాపట్ల ఆర్డిఓ, డి.ఎం.హెచ్.ఓ**

**సమాజ శ్రేయస్సుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని కితాబు.**



రక్తదానం చేసిన యువత కు సర్టిఫికెట్ లు అందిస్తున్న డి ఎమ్ హెచ్ ఓ విజయమ్మ.

**అక్టోబర్ 22 కర్లపాలెం లక్ష్యం న్యూస్.** ప్రముఖ సమాజ సేవకులు మోపర్తి జాన్ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది . కర్లపాలెంలోని కేర్ క్యాంపస్ నందు బుధవారం 200 మంది యువకులు, సామాజిక సేవా నిబద్ధత కలిగిన ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు. నీడ్స్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఈ రక్త దాన శిబిరాన్ని బాపట్ల ఆర్డిఓ గ్లోరియా, కర్లపాలెం, బాపట్ల తహసిల్దార్లు షాకీర్ పాషా, సలీమా ప్రారంభించగా.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్. విజయమ్మ రక్తదాతలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా బాపట్ల ఆర్డిఓ గ్లోరియా మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా ఓ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సమాజ సేవకులు మోపర్తి జాన్ ను అభినందించారు. సమాజ శ్రేయస్సు కోసం ఇలాంటి కార్యక్రమాలు జరగడం అభినందనీయం అన్నారు. డిఎంహెచ్ ఓ డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను రక్షించే అవకాశం లభిస్తుందన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. సమాజ సేవకులు మోపర్తి జాన్ మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరానికి అనుహ్య స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నిస్సి జోసఫ్, మిషన్స్ డైరెక్టర్ స్టీవ్ కాలిన్స్, బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు పూర్ణచంద్ర ,సాంబశివ రెడ్డి ,బ్యూలా లివింగ్ స్టన్ , ల్యాబ్ టెక్నీషియన్ బుజ్జిబాబు, అంటరాని నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చార్వాక , దళిత నాయకులు పరమానంద కుమార్, ఆర్మీ విజయ్, కర్లపాలెం మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, అజీమ్ ఖాన్, టిడిపి నాయకులు పఠాన్, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ



**లక్ష్యం న్యూస్ నందిగామ**

ట్రైని సబ్ ఇన్స్పెక్టర్ సూర్యవంశీ వాహనాలు తనిఖీ నిర్వహించారు ఇందులో భాగంగా వాహనాల నెంబర్ ప్లేట్స్ హెడ్ లైట్లు తనిఖీ చేసి అనాదికారంగా ఎల్ ఈ డి బల్బులు వాడితే చట్ట, శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనందారులకు హెచ్చరిక చేశారు మైనర్లకు వాహనాలు ఇవ్వ వద్దని తెలియపరచారుఈ కారిక్రమాం లో ట్రాఫిక్, పోలీస్సిబ్బంది పాల్గొన్నారు

# కాకాని శివయ్య సేవలో హైకోర్టు న్యాయమూర్తి



**పెదకాకాని, అక్టోబర్ 22. లక్ష్యం న్యూస్:** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి. గోపాల్ కృష్ణారావు దంపతులు కార్తీక మాస ప్రారంభం బుధవార శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. జస్టిస్ వి. గోపాల్ కృష్ణారావు దంపతులకు ఆలయ అధికారులు సాదర స్వాగతము పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు అష్టోత్తరం ప్రత్యేక పూజలు జరిపించి. అనంతరము నిత్య కళ్యాణ మండపము నందు ఆలయ అర్చకస్వాములు, వేదపండితులు వేద ఆశీర్వచనాలు చేయగా శ్రీ స్వామి వారి శేషవస్త్రముతో సత్కరించి లడ్డూ ప్రసాదాలు, శ్రీ స్వామి వారి చిత్రపటం అందజేసినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు.ం

# కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఏదీ..?

**ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ గుంటి అనిల్ కుమార్ ప్రభుత్వానికి సూటి ప్రశ్న ?**



అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేసి కౌలు రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించాలని ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ గుంటి అనిల్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి కౌలు రైతు కుటుంబానికి పెట్టుబడి సాయం కింద ప్రతి ఏడాది రూ 20 వేలు ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసి గద్దెనెక్కిన తర్వాత ఆచరణలో విస్మరించారని రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని వారు విమర్శించారు.కౌలు రైతులను కేంద్రప్రభుత్వం గుర్తించకపోయిన రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్రంలో ఉన్న భూమిలేని కౌలు రైతులకు ప్రత్యేకంగా సంవత్సరానికి రూ 20వేలు చొప్పున ఇస్తామని చెప్పిన విషయం కూటమి నేతలకు గుర్తు లేకపోవడం బాధాకర మన్నారు.మొదటి దపాగా అక్టోబర్ నెలలో దీపావళి కానుకగా ఇస్తామని ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో రాష్ట్రప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. అందులో బాగంగా మొదటి విడతగా రూ10వేలు కౌలు రైతుల ఖాతాలో జమ చేస్తామని వాగ్ద.

# తెనాలి డివిజన్ స్కూల్ గేమ్స్ ఆటల పోటీలు



**మంగళగిరి అక్టోబర్ 22 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)** అండర్-17 బాల బాలికల 69 వ స్కూల్ గేమ్స్ తెనాలి డివిజన్ స్థాయి ఆటల పోటీలు పిఎంఎస్ హెచ్ ఆర్ ఐ వీజెడ్పీ ఉన్నత పాఠశాల పెనుమాక నందు పోటీలు నిర్వహించినట్లు ఆ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి. అనంత శివ తెలియజేసినారు. ఈ పోటీలలో 8 మండలాలకు చెందిన సుమారుగా 640 మందికి పైగా క్రీడాకారులు వాలీ బాల్, ఖో ఖో, కబడ్డీ ఆటలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాడేపల్లి మండల తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, గుంటూరు జిల్లా రైతు సంఘ నాయకుడు కళ్ళం రాజశేఖర రెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షుడు కళ్ళం శివ గోవింద రెడ్డి, ఎస్ ఎమ్ సీ చైర్మన్ తెనాలి కోటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా తెనాలి డిప్యూటీ డిఈఓ జి. శాంత కుమారి పాల్గొని




జెండా ఆవిష్కరణ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో వాలీ బాల్ పోటీలలో బాలుర విభాగంలో తాడేపల్లి మండలం విన్నర్, దుగ్గిరాల మండలం రన్నర్, బాలికల విభాగం లో చేబ్రోలు మండలం విన్నర్, తెనాలి మండలం రన్నర్, కబడ్డీ పోటీలలో బాలుర విభాగంలో తాడేపల్లి మండలం విన్నర్, కొల్లిపర మండలం రన్నర్, బాలికల విభాగంలో తాడేపల్లి మండలం విన్నర్, కొల్లిపర మండలం రన్నర్. ఖో ఖో పోటీలలో బాలుర విభాగంలో మంగళగిరి మండలం విన్నర్, తాడేపల్లి మండలం రన్నర్, బాలికల విభాగం లో మంగళగిరి మండలం విన్నర్, తాడేపల్లి మండలం రన్నర్, విజయం సాధించారని తెనాలి డివిజన్ కో ఆర్డినేటర్ బి. రమేష్ బాబు తెలియచేసినారు. ఈ కార్యక్రమం లో వ్యాయామ ఉపాధ్యాయులు జి. జితేంద్ర కుమార్, కె. నాగరాజు, యం. రవి, కె. రజిని నాయక్, డి. భాస్కర్, యన్. రవి, ఎన్. హరి కృష్ణ, మంజు లత, సుజాత, రాధిక, మంజుల వాణి, యం. సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి భువన్ ధార్మిక సాయిని ఆశీర్వదించిన మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట అక్టోబర్ 22 లక్ష్యం న్యూస్**

మండలం లోని నాగభైరువారిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మందలపు జగదీష్ చంద్ర ప్రసాద్ చిలకలూరిపేట పట్టణంలోని పోలిరెడ్డిపాలెం రామ్ శ్రీ హెూమ్స్ అపార్ట్మెంట్ లోని తన నూతన గృహానికి గృహప్రవేశ వేడుక, తన కుమారుని 5 వ పుట్టినరోజు వేడుకలు జరుగుచుండగా ఆవేడుకలకుశాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ,నాయుడు రమేష్ హాజరై చిరంజీవి భువన్ ధార్మిక సాయిని ఆశీర్వదించి, జగదీష్ ని అభినందించరు.ఈ వేడుకలో వారివెంట చాపలమడుగు రామలింగయ్య , నాయుడు చిన్నా , దొప్పలపూడి అప్పారావు , చాపలమడుగు రవి ,తియ్యగూర నరేంద్రరెడ్డి , పేర్ల శరత్ చంద్ , షేక్ బషీర్ , షేక్ నాగూర్ , కన్నా తదితరులు ఉన్నారు.

# రీసర్వే షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలి

**జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి**

**అనకాపల్లి, లక్ష్యం ప్రతినిధి అక్టోబరు 22::** జిల్లాలో రీసర్వే నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూ శాఖ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పి.జి.ఆర్.ఎస్., రీసర్వే, ఎం.ఎల్.సి.సి., ఐవిఆర్ఎస్, నీటితీరువా, కోర్టుకేసులు, సివిల్ సప్లయి, స్మార్ట్ కార్డు పంపిణీ, ఆర్ఒఆర్ కోర్టు, దీపం-2 పథకం రీ పేమెంటు, ఓటరు మ్యాపింగు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

సమావేశం లో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు రెండు విడతలు రీ సర్వే చేయడం జరిగిందన్నారు. మొదటి విడత 24 గ్రామాలలో రీ సర్వే పూర్తిచేయడం జరిగిందని, రెండవ విడతలో గ్రామాలలో 30 రీ సర్వే జరుగుచున్నదని, సర్వే షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. మూడవ విడత రీసర్వే లో అనకాపల్లి డివిజనులో 15 గ్రామాలు, నర్సీపట్నం డివిజనులో 15 గ్రామాలలో అక్టోబరు 3వ తేదినుండి రీ సర్వే చేపట్టడం జరిగిందని, ఈ 30 గ్రామాలలో గ్రామసరిహద్దులు నిర్ణయించడం జరిగిందని, ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగిందని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. రీ సర్వే కార్యక్రమంలో 80 సర్వే బృందాలు పనిచేస్తున్నాయన్నారు. సర్వేలో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా పూర్తిచేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. డివిజను, మండల స్థాయిలో నిర్వహించే పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేయాలని, వచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి, రశీదు అందించాలని తెలిపారు. అర్జీదారునితో అధికారులు స్వయంగా మాట్లాడి సమస్యను పరిష్కరించాలని, అర్జీదారుడు సంతృపిచెందే విధంగా అర్జీ పరిష్కారవిధానం ఉండాలన్నారు. ప్రభుత్వ భూముల సర్వే చేయాలని, ఎక్కడైనా ఆక్రమణలను గుర్తించినట్లయిన ఆక్రమణదారులకు నోటీసులు అందజేయాలన్నారు. మండల స్థాయి సమన్వయ కమిటీకి సిఫార్సుచేసిన సివిల్ కేసులను శతశాతం పరిష్కరించుటకు కృషిచేయాలని తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య సివిల్ తగాదాలకు వారికి కౌన్సిలింగు నిర్వహించుటద్వారా పరిష్కారం చూపాలని తెలిపారు. నీటితీరువా వసూలు పెంచాలని, నిర్దేశించిన మొత్తాలను వసూలు చేయాలన్నారు. పౌర సరఫరాల శాఖకు సంబంధించి రేషను షాపులు, బియ్యం బిల్లు, పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలను తహశీల్దార్లు, సివిల సప్లయి అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. రేషను స్మార్ట్ కార్డులు శతశాతం పంపిణీ పూర్తిచేయాలన్నారు. దీపం పథకానికి సంబంధించి ఎవరికైనా రీపేమెంటులో సమస్య వచ్చినట్లయిన, వెంటనే పరిష్కరించి లబ్ధిదారులందరికీ డబ్బులు వారి అక్కౌంటులో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డిజినల్ అధికారులు వివిరమణ, షేక్ ఆయిషా, జిల్లా సప్లయి అధికారి మూర్తి, సర్వే సహాయ సంచాలకులు గోపాలరాజు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# పెదవడ్లపూడి జెడ్పీ హైస్కూల్లో ఆర్వో వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ




**మంగళగిరి అక్టోబర్ 22 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరి మండలం పెద్ద వడ్లపూడి గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు శుభ్రమైన తాగునీరు అందించడానికి రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ముందుకొచ్చింది. ?50,000/- ఖర్చుతో ఆర్వో వాటర్ ప్లాంట్ను బుధవారం పూర్తిగా పునరుద్ధరించి, వచ్చే రెండు సంవత్సరాల పాటు నిర్వహణకు అవసరమైన వనరులు సమకూర్చారు. ఈ ఆర్వో వాటర్ ప్లాంట్ ను మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ చేతుల మీదుగా ప్లాంట్ ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో పి డి జి రత్న ప్రభాకర్ అసిస్టెంట్ గవర్నర్ పూర్ణ చందు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత కొన్ని నెలలుగా విద్యార్థులు తాగునీరు లభించక కష్టపడుతున్న పరిస్థితిని గుర్తించి, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి చేపట్టిన సేవా కార్యక్రమం నిజంగా ప్రశంసనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ శైలజ , మంగళగిరి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ప్రగడ రాజశేఖర్,రోటరీ క్లబ్ ఛార్టర్డ్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి, సెక్రెటరీ నిరంజన్ గుప్తా, పాస్ట్ ప్రెసిడెంట్ గాజుల శ్రీనివాస్, అందే మురళి, జొన్నడుల బిక్షా రావు, మాదాల రమేష్, అన్నే రత్న ప్రభాకర్ పాల్గొన్నారు.

# 8 ఏళ్ల పాటు ఒంటరి పోరాటం చేసిన శివరంజని

**హైదరాబాద్, అక్టోబరు 22, లక్ష్యం న్యూస్ లక్ష్యం న్యూం**

పట్టువదలని విక్రమార్కుడి కథలు మనం చిన్నప్పుడు చదువుకిని ఉంటాం.. కానీ హైదరాబాద్‌కు చెందిన పిల్లల వైద్యురాలు శివరంజని సంతోష్ చేసిన పోరాటం.. దేశ ఆరోగ్య విభాగాన్ని కదిలించింది. సమాజపు ఆరోగ్య పరిరక్షణ కోసం, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యం కోసం గళం వినిపించిన ఆమె ప్రయత్నాలు ఫలాన్నిచ్చాయి. ఆమె సాధించిన విజయం ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఫుడ్ సేఫ్టీ కమిషనర్లు మరియు లైసెన్స్ అధికారి?లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది: "ఇకపై ఎలాంటి ఫుడ్ ప్రాడక్ట్స్‌పై అనే పదాన్ని వాడకూడదని నిర్దేశించింది. ఇందుకోసం హైదరాబాద్‌కు చెందిన శివరంజని 8ఏళ్లపాటు పోరాటం చేశారు. ఆమె పోరాటం ఫలించి ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ ఫిల్మ్ నగర్ ప్రాంతంలో చిన్నపిల్లల క్లినిక్ నిర్వహిస్తున్న డాక్టర్ శివరంజని. లేబుల్‌తో టెట్రా ప్యాక్‌లలో విక్రయిస్తున్న ఎనర్జీ డ్రింకులు ఆరోగ్యానికి హానికరం అని గుర్తించారు. వాటి విక్రయాలు ఆపేయాలని... పేరు తీసేయాలని ఆమె డిమాండ్ చేస్తూ..వచ్చారు. దీనిపై 8ఏళ్ల పాటు సుదీర్ఘంగా పోరాటం చేశారు. ఎట్టకేలకు అక్టోబర్ 14న అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆర్డర్ వచ్చిన వెంటనే డాక్టర్ శివరంజనీ భావోద్వేగానికి గురయ్యారు. 8 ఏళ్లపాటు తాము ఎంత పోరాటం చేసిందీ తలుచుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు. "ఇది నాకు చాలా పెద్ద రిలీఫ్‌గా ఉంది. ఇన్నేళ్ళుగా ప్రైవేటు కంపెనీలు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాయి. అసలు అనేది ప్రాణాలు కాపాడే ఔషధం. దీన్ని తప్పుడు లేబులింగ్, వక్రీకృత మార్కెటింగ్ ద్వారా సంప్రదించి, అసలు దీన్ని తీసుకుంటే ? ముఖ్యంగా పిల్లలకు, పెద్దలకు డయేరియా మరింత ముదిరేలా చేస్తుంది. ఈ అవినీతి మీద పోరాటం ఇప్పుడు ఫలితాన్నిచ్చింద"న్నారు. అధిక చక్కెరవున్న డ్రింక్స్ ను అనే పేరు ద్వారా ప్రజలకు అమ్మడమే కాకుండా, ఔషధాలుగా ప్రచారం చేశారు. "ఒకవైపు మన దేశంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో 13% మరణాలకు డయేరియా కారణమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో పేరుతో పిల్లలకు తప్పు సమాచారం ఇచ్చిన వారిని ఎలా క్షమించగలం?" అని డా. శివరంజని ప్రశ్నించారు.ప్రపంచవ్యాప్తంగా అనేది చికిత్స కోసం ఉపయోగించే ప్రత్యేకమైన ఫార్ములా. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ చేసిన ఫార్ములా ప్రకారం లీటర్‌కు 2.6 గ్రాములు సోడియం క్లోరైడ్, 1.5 గ్రాముల పొటాషియం క్లోరైడ్, 2.9 గ్రాముల సోడియం సిట్రేట్, 13.5 గ్రాముల డెక్స్ట్రోస్ ఉండాలి. ఇది డయేరియా వంటి పరిస్థితులలో భద్రతగా శరీరాన్ని రక్షించడానికి, ఒత్తిడిని తగ్గించడానికే కేటాయించారు. శరీరం నీరసించిపోయినప్పుడు.. లవణాలను ఎక్కువుగా కోల్పోయినప్పుడు వైద్యులు దీనిని సిఫారసు చేస్తారు. కానీ ఇదే పేరుతో మార్కెట్‌లో చాలా ఎనర్జీ డ్రింకులు వచ్చేశాయి. పేరుతో ఎనర్జీ డ్రింక్స్, ఇతర తేనె/ఫ్రూట్ బేస్డ్ డ్రింక్స్ అమ్ముతున్నారనే విషయం డాక్టర్ శివరంజని గమనించారు. ఈ డ్రింక్‌లలో చక్కెర అధికంగా ఉండడం, అసలు రాఖీకు అవసరమైన సంతులిత లవణాలు ఉన్నదీ లేదో తెలియదు. కొన్ని ప్యాకెట్ల లీటర్‌కు 120 గ్రాముల కంటే ఎక్కువ చక్కెర! అలాంటి డ్రింక్‌లు అసలు డీహైడ్రేషన్ ఉన్న చిన్నారులకు మరింత ప్రమాదకరం.ప్రమాదకరమైన చెక్కర పానీయాలన్ని పేరుతో అమ్మకాలు చేయడంపై నేరుగా పోరటానికి దిగారు శివరంజని..!మొదట్లో ఆమె, సోషల్ మీడియా వేదికల ద్వారా ఈ మోసాన్ని తేల్చుకునే ప్రయత్నం చేశారు. అందరినీ హెచ్చరించారు, "మీరు పిల్లల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పెట్టవద్దు." యధేచ్ఛగా కంపెనీలు అని ప్రచారం చేసే ఉత్పత్తులను నిలిపేయాలని కోరారు. రెగ్యులేటరీ అధికారి దగ్గర స్పందన రాలేదు. చివరకు ద్వారా పరిష్కారం కోసం ప్రయత్నించారు. అక్కడ కూడా అనుకున్నంత స్పందన లేదు. 2022లో తెలంగాణ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేశారు. మొదట కోర్టు ఆమెతోఏకీభవించింది. 2022 ఏప్రిల్‌లో ఫేక్ ఎనర్జీ డ్రింక్స్‌పై రాఖీ ట్యాగ్ వేయడాన్ని నిషేధించింది. కానీ, కొన్ని నెలలకే వెనకడుగు వేసింది. 'ఈ డ్రింక్ చిఊూ ప్రమాణాలకు అనుగుణమైన రాఖీ కాదు' అనే డిస్క్లెయిమర్‌తో బ్రాండ్‌ను తిరిగి అనుమతించింది. ఫార్మా జెయింట్స్ ఏదో ఒక రూపంలో తనను ఓడించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలుసుకున్న శివరంజనీ పోరాటాన్ని మరింత తీవ్రం చేశారు. ఈసారి కేంద్ర ఆరోగ్యశాఖ బ్రాండ్ ఎనర్జీ డ్రింకులు తయారు చేస్తున్న సంస్థలను పార్టీలను చేస్తూ మరో ఖఎఒ వేశారు. ఆమె ఫోరాటం ఫలించి అక్టోబర్ 14న తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ప్రమాణాలకు లోబడి లేనటువంటి ఒక్క ఉత్పత్తి కూడా రాఖీ ట్యాగ్ వాడరాదు. పేరు, ట్రేడ్‌మార్క్, బ్రాండ్లలో ఉపయోగించినా నిబంధనలకు విరుద్ధమే. అని ఆదేశాలిచ్చింది. ఇప్పటిదాకా చేపట్టిన డాక్టర్ శివరంజని పోరాటం ద్వారా దేశవ్యాప్తంగా వేల కొలదిగా చిన్నారులకు, వారికి పట్టిన తల్లిదండ్రులకు అండగా నిలిచారు. ఒక్క మహిళ నిరల్లాడిన దీర్ఘకాల పోరాటం భారత ఆరోగ్య రంగాన్ని మారుస్తూ, అందరికీ స్ఫూర్తిగా నిలిచింది.డాక్టర్ శివరంజని పోరాటం, ఫార్మా కంపెనీలను ఎదుర్కొని ఆమె చూపించిన తెగువ.. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడంలో చారిత్రక స్థానం సంపాదించాయి. ముఖ్యంగా సరైన అవగాహన లేక.. మెడికల్ షాపుల్లో అమ్ముతున్న అధిక చెక్కర కలిగిన ఎనర్జీ డ్రింకులను కొనుగోలు చేస్తూ.. పిల్లల ఆరోగ్యాన్ని చేతులారా చెడగొట్టుకుంటున్నారు.

# కాకినాడ నగర సమగ్ర అభివృద్ధి కి ప్రణాళికలు

**కాకినాడ లక్ష్యం న్యూస్**

కాకినాడ నగర సమగ్ర అభివృద్ధి, ఆర్థిక సుస్థిరత పౌర సౌకర్యాల మెరుగుదల లక్ష్యంగా నగరాన్ని ఆర్థిక వనరులను బలోపేతం చేయడంతో పాటు పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కాకినాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో కలెక్టర్ షణ్మోహన్, మున్సిపల్ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణానికి అనుకూలమైన అన్ని వనరులు ఉన్న కాకినాడ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. నగర సమగ్ర అభివృద్ధి, ఆర్థిక సుస్థిరత, పౌర సౌకర్యాల మెరుగుదల లక్ష్యంగా నగరాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొంది స్తున్నమన్నారు. ఇందుకు కాకినాడ నగరంలోని వివిధ మార్గాల ద్వారా ఆదాయ వనరులు సమకూర్చుకొని నగరపాలక సంస్థను రాష్ట్రంలో ఆదర్శమైన పట్టణంగా తీర్చిదిద్దెందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో నగరపాలక సంస్థ ఆదాయ వనరుల మెరుగుపరిచేందుకు ఉన్న అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఇందిలో భాగంగా రానున్న 3 నెలల్లో కొన్ని మార్పులు తీసుకురావడంపై దృష్టి పెట్టినట్లు ఆయన వివరించారు.

## మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో

# సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ





**మంగళగిరి అక్టోబర్ 22 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

అనారోగ్యంతో బాధపడుతున్న వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో బుధవారం టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. 19 వ వార్డ్ కి చెందిన తమ్మా రామిరెడ్డి కి 65,541/- రూపాయల,చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్ కు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి దారా దాసు,బి.వెంకటరెడ్డి, సైకం సాంబయ్య,కొమరం చినబచ్చయ్య, పోతాబత్తిన శ్రీనివాసరావు, ఎస్ కే శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# యూఏఈ పర్యటనకు సీఎం చంద్రబాబు

- పెట్టుబడుల సాధనకు ముఖ్యమంత్రి మూడు రోజుల పర్యటన
- పారిశ్రామిక వేత్తలతో రోడ్ షో, తెలుగు డయాస్పోరా సమావేశాల్లో పాల్గొననున్న చంద్రబాబు
- విశాఖ సమ్మిట్‌కు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించనన్న ముఖ్యమంత్రి
- యూఏఈలో పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ

అమరావతి, అక్టోబరు 22 లక్ష్యం న్యూస్

యూఏఈ పర్యటనకు బయలుదేరారు. ఉదయం అమరావతి నుంచి హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లారు. అక్కడి నుంచి 10 గంటలకు యూఏఈకు బయలుదేరుతారు. విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సుకు దేశ విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధుల్ని ఆహ్వానిస్తోంది. దీంట్లో భాగంగా యూఏఈలో పర్యటించే ముఖ్యమంత్రి మూడు రోజుల పాటు వివిధ పారిశ్రామికవేత్తలతో భేటీ అవుతారు. అలాగే ఓ సైట్ విజిట్ చేస్తారు. ఈ సైట్ విజిట్లో భాగంగా దుబాయ్ ఫ్యూచర్ మ్యూజియాన్ని ముఖ్యమంత్రి బృందం సందర్శించనుంది. ఇవాళ మొత్తంగా ఐదు సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ అవుతారు. అలాగే రాత్రి సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ రోడ్ షోలో పాల్గొంటారు. నవంబరు 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని పారిశ్రామికవేత్తలను సీఎం ఆహ్వానించనున్నారు. అలాగే పర్యటన చివరి రోజున దుబాయ్‌లో AP NRT ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. తొలి రోజు పర్యటనలో భాగంగా శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూథా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశం అవుతారు. వీరితో వన్ టు వన్ సమావేశాలు నిర్వహిస్తారు.

# అమిత్ షాకు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ ,పవన్ కల్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు

(మొదటిపేజీ తరువాయి )

' అంటూ ట్వీట్ చేశారు.భారతీయ జనతా పార్టీ కీలక నేత, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జన్మదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. "హోంశాఖ మంత్రివర్యులు శ్రీ అమిత్ షా గారికి జన్మదిన శుభాకాంక్షలు. దేశ సేవలో మీరు ఆరోగ్యంగా, దీర్ఘాయుష్మంతులుగా ఉండాలని ప్రార్థిస్తున్నాను" అని చంద్రబాబు పేర్కొన్నారు.అలాగే మంత్రి నారా లోకేశ్ కూడా శుభాకాంక్షలు తెలుపుతూ, "అమిత్ షా గారికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు. దేశ పాలన, జాతీయ భద్రత పట్ల మీ అంకితభావం అందరికీ ప్రేరణగా నిలుస్తోంది. మీకు ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని కోరుకుంటున్నాను" అని తన సందేశంలో పేర్కొన్నారు.జన్మదినం సందర్భంగా అమిత్ షాకు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు, నాయకులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



## ఏపీ-యూఏఈ మధ్య పారిశ్రామిక బంధం

# బలపడేందుకు సహకరించండి

(మొదటిపేజీ తరువాయి )

యూఏఈ -ఏపీ పారిశ్రామిక బంధం ధృఢంగా ఉండేలా చూడాలని సూచించారు. ఇప్పటికే భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి యూఏఈ దేశాలకు చెందిన వివిధ సంస్థలు ముందుకు వచ్చిన నేపథ్యంలో ఏపీలో ఉన్న అవకాశాలను ఆయా దేశాల్లోని కంపెనీలకు వివరించాలని చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అనుమతులు ఇస్తోందని అన్నారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో సీఐఐతో కలిసి భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తున్నామని... యూఏఈలోని వివిధ సంస్థలను ఆ సదస్సుకు ఆహ్వానిస్తున్నామని దుబాయిలోని భారత ఎంబసీ ప్రతినిధులకు సీఎం తెలిపారు. ప్రధాని మోదీ చొరవ వల్లే దేశంలో చాలా మార్పులు వచ్చాయని.. భారత్ ను పెద్ద ఎత్తున ఆయన ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు పెరగడానికి ప్రధాని చేస్తున్న కృషే కారణమని ముఖ్యమంత్రి తెలిపారు.

**విద్య వైద్య రంగాల్లో యూఏఈ ఆసక్తి**

ట్రేడ్ అండ్ టెక్నాలజీ రంగంలో భారత్ దేశానికి యూఏఈ భాగస్వామిగా ఉందని దుబాయ్‌లోని కాన్సులేట్ జనరల్ సతీష్ కుమార్ శివన్ వివరించారు. ఇరుదేశాల పరస్పర పెట్టుబడులతో బంధం మరింత బలపడిందని సీఎంకు వివరించారు. మూడేళ్లలో 50 శాతం మేర ఇరుదేశాల మధ్య వాణిజ్యం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం యూఏఈ టెక్నాలజీ రంగంపై ఎక్కువగా వ్యయం చేస్తోందని భారత్ నుంచి వచ్చే నిపుణులకు భారీ ఎత్తున అవకాశాలు ఉన్నాయని సీఎంకు వివరించారు. ప్రస్తుతం యూఏఈ నాన్ ఆయిల్ ఎకానమీ వైపుగా దృష్టి పెట్టిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై యూఏఈ 2017లోనే ఓ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసిందని సీఎంకు సతీష్ కుమార్ శివన్ తెలిపారు. మరోవైపు యూఏఈలో 23 బిలియన్ డాలర్ల పెట్టుబడులు భారత్ పెట్టిందని ఇందులో 50 శాతం గత ముడేళ్లలో వచ్చినవేనని యూఏఈలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ ఏ.అమర్నాథ్ తెలిపారు. భారత్ లోని విద్య వైద్య రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈ ఆసక్తి చూపుతోందని వివరించారు. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ పార్క్ లోనూ యూఏఈ నుంచి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అమర్నాధ్ తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**సీఎంకు సాదర స్వాగతం**

దుబాయ్‌లోని అంతర్జాతీయ స్థాయి సంస్థలకు అవసరమైన టెక్నాలజీ నిపుణులను అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. యూఏఈలో తెలుగువాళ్లు ఉన్నారని...వారికి అవసరమైన సహకారాన్ని అందించాలని ఎంబసీ ప్రతినిధులను సీఎం చంద్రబాబు కోరారు. దుబాయ్ లో తన పర్యటన చివరి రోజున తెలుగు డయాస్పోరా కార్యక్రమం నిర్వహించనున్నట్టు సీఎం చంద్రబాబు చెప్పారు. అంతకు ముందు హైదరాబాద్ నుంచి దుబాయ్ కు చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు స్థానిక తెలుగు ప్రజలు విమానాశ్రయానికి వచ్చి ఘనంగా స్వాగతం పలికారు. దుబాయిలో ఉన్న తెలుగు వారు.. ప్రత్యేకించి మహిళలు తెలుగు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం తెలియచేశారు. తనకు స్వాగతం పలకడానికి వచ్చిన వారిని సీఎం అప్యాయంగా పలకరించారు

# ఆక్వా రంగ అభివృద్ధికి మంత్రి లోకేష్ కృషి అభినందనీయం

(మొదటిపేజీ తరువాయి )

ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపు, నిల్వ సామర్థ్యం, ప్రాసెసింగ్, కోల్డ్ చైన్, ప్యాకేజింగ్ రంగాల్లో ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల రైతులకు లాభం చేకూరుతుందని తెలిపారు.ఏపీ సీ ఫుడ్ బ్రాండ్‌కి అంతర్జాతీయ గుర్తింపు తేవాలన్న మంత్రి లోకేష్ సంకల్పం రాష్ట్రానికి గౌరవం తెస్తుందని అన్నారు. రాష్ట్రానికి 1,000 కిలోమీటర్ల విస్తీర్ణం గల సముద్రతీరం ఆక్వా పరిశ్రమకు బలమైన ఆధారమని, ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రభుత్వం చురుకుగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, సాంకేతిక రంగాల్లో మంత్రి లోకేష్ చూపుతున్న ప్రగతిశీల ఆలోచనలను ప్రశంసిస్తూ, వెస్టర్న్ సిడ్నీ వర్సిటీతో సంయుక్త పరిశోధన కార్యక్రమాలకు తీసుకుంటున్న చర్యలు ఆహ్వానించదగినవని అన్నారు. రైతులకు స్మార్ట్ ఫార్మింగ్ టెక్నాలజీ అందించే చర్యలు ప్రశంసనీయం అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం పెట్టుబడుల వర్షం కురుస్తోందని, ఆక్వా రంగం అభివృద్ధి ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు

# వ్యతిరేకంగా నిరసనలు

(మొదటిపేజీ తరువాయి )

వేణుగోపాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్ హయాంలో ఏడు మెడికల్ కాలేజీలు పూర్తి అయ్యాయి. అబద్ధాలు చెప్పి దబాయించడం చంద్రబాబు అలవాటే. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకిస్తున్నారు. వైయస్ జగన్ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలకు శంకుస్థాపన చేశారు. కోవిడ్ తర్వాత ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి అయ్యాయి. కూటమి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపే వరకు వైయస్ఆర్‌సీపీ పోరాటం చేస్తుంది. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ దుర్మార్గ చర్య. దీనిపై ప్రజల్లో కూడా వ్యతిరేకత బాగా పెరిగింది. ప్రభుత్వం వెనక్కు తగ్గే వరకు పోరాటం చేస్తాం. ఇది రాజకీయాల కోసం కాదు, రాష్ట్ర భవిష్యత్తు కోసమే. ఈనెల 28న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో నిరసన ర్యాలీలు చేస్తాం. ప్రజాస్వామ్య వాదులంతా హాజరు కావాలని కోరుకుంటున్నాం. ఇప్పటికే కోటి సంతకాల సేకరణ ఉధృతంగా జరుగుతోంది. ప్రజల అభిప్రాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్తాం. స్వచ్ఛందంగా ప్రజా సంఘాలు, మేధావులు ఈ పోరాటంలో పాల్గొంటున్నారు. అందులో భాగంగానే ఈనెల 28న అసెంబ్లీ నియోజకవర్గాలలో ర్యాలీలు చేయబోతున్నాం. తర్వాత నవంబర్ 12న జిల్లా కేంద్రాలలో కూడా ర్యాలీలు చేస్తాం. కోటి సంతకాలు పూర్తి చేసుకుని వాటిని నవంబర్ 23న జిల్లాలకు తరలిస్తాం. అనంతరం కేంద్ర కార్యాలయానికి వస్తాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణను ఆపాలి. పేద, మధ్య తరగతి కుటుంబాలకు వైద్యం, వైద్య విద్యను అందించాలన్నది వైఎస్ జగన్ ఉద్దేశం. అందుకే 17 మెడికల్ కాలేజీలను తీసుకువచ్చారు. మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఒక ప్రణాళిక ప్రకారం జరుగుతాయి. ఒక్కరోజులో ఏ కాలేజీ పూర్తి కాదు. ఎయిమ్స్ లాంటి సంస్థ పూర్తవటానికే తొమ్మిదేళ్లు పట్టింది.పులివెందుల కాలేజీ పూర్తయినా చంద్రబాబు సీట్లు రాకుండా అడ్డుకున్నారు. పాడేరు కాలేజీకి 50 సీట్లు చాలని మిగతావి రాకుండా అడ్డుకున్నారు. సంవత్సరానికి వెయ్యి కోట్లు చొప్పున నాలుగైదేళ్లు ఖర్చు చేస్తే కాలేజీలన్నీ అందుబాటులోకి వస్తాయి. పీపీపీ అంటే ప్రయివేటీకరణ కాదని చంద్రబాబు కొత్త భాష్యం చెప్తున్నారు. లాభాల కోసమే ప్రైవేటు వ్యక్తులు మెడికల్ కాలేజీలతో వ్యాపారం చేస్తారు. ఇప్పటికే ఎవరెవరికి ఏ కాలేజీని దోచి పెట్టాలో నిర్ణయం తీసుకున్నారు. ఇక పేద, మధ్య తరగతి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పవు. ఇలాంటి విధ్వంసాన్ని ఏపీలో ఎప్పుడూ చూడలేదు. కానీ, తన మీడియా పవర్‌తో ఎదుటి వారిపై విమర్శలు చేస్తున్నారు' అని అన్నారు.

# పెట్టుబడి వేటలో లోకేష్ ..

**విశాఖపట్టణం అక్టోబరు 22, లక్ష్యం న్యూస్**

ఏపీ ప్రభుత్వం దూకుడు పెంచింది. పెట్టుబడుల వేటలో పడింది. ఒకవైపు మంత్రి నారా లోకేష్ ఇప్పటికే ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నారు. సీఎం చంద్రబాబు నవంబర్ మొదటి వారంలో లండన్ పర్యటనకు వెళ్ళనున్నారు. అయితే తాజాగా ఈరోజు గల్ఫ్ దేశాల పర్యటనకు బయలుదేరనున్నారు చంద్రబాబు. దుబాయ్, అబుదాబి, యూఏఈ లో పర్యటించనున్నారు. వచ్చే నెలలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరగనుంది. పారిశ్రామికవేత్తల కోసం ఆయన పర్యటన కొనసాగునుంది. స్వయంగా ఆదేశాలకు వెళ్లి పారిశ్రామికవేత్తలతో రోడ్ షో నిర్వహించనున్నారు. పెట్టుబడులను ఆహ్వానించనున్నారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూల వాతావరణాన్ని వారికి వివరించనున్నారు. ప్రధానంగా ఏపీలో రియల్ ఎస్టేట్, భవన నిర్మాణం, లాజిస్టిక్స్, రవాణా, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆయన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించనున్నారు. వివిధ దేశాల నుంచి పెట్టుబడుదారులను ఆకర్షించి.. రాష్ట్ర ఆర్థిక



అభివృద్ధికి బాటలు వేయాలని భావిస్తున్నారు. సీఎం చంద్రబాబు వెంట మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి వెళ్ళనున్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులను సైతం తీసుకెళ్లనున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను పారిశ్రామికవేత్తలకు వీరంతా వివరించనున్నారువచ్చే నెలలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరగనుంది. ప్రపంచ దిగ్గజ సంస్థలు కూడా వచ్చే అవకాశం ఉంది. ఏపీ ప్రభుత్వం వారితో కీలక ఒప్పందాలు చేసుకునే పరిస్థితి ఉంది. అందుకే ఇప్పుడు భారీగా పెట్టుబడులు వచ్చే వీలుగా సీఎం చంద్రబాబు గల్ఫ్ పర్యటనకు వెళ్తున్నారు. అక్కడ ఉండే ఎన్నారై, ప్రవాసాంధ్రులను సైతం కలవనున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టించే వీలుగా వారిని ఒప్పించనున్నారు. మరోవైపు నవంబర్ రెండు నుంచి ఐదు వరకు లండన్ పర్యటనకు వెళ్తున్నారు చంద్రబాబు. అది కూడా పెట్టుబడుల సాధనే లక్ష్యంగా కొనసాగనుంది. ఏపీ అభివృద్ధికి పరిశ్రమల రాక అనేది కీలకం అని భావిస్తున్న కూటమి ప్రభుత్వం.. విశాఖ పెట్టుబడుల సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గతంలో సీఎం చంద్రబాబు సింగపూర్, దావోస్ లలో పర్యటించి పెట్టుబడుదారులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ఇప్పుడు మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా, సీఎం చంద్రబాబు గల్ఫ్ దేశాల పర్యటన ఒకే సమయంలో జరుగుతుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తాయని మాత్రం ఒక అంచనా ఉంది.

# నారాయణ... నారాయణ

**నెల్లూరు, అక్టోబరు 22, లక్ష్యం న్యూస్**

ఏపీ రాజకీయాల్లో పిఠాపురం నియోజకవర్గం ఎప్పుడూ హాట్ టాపిక్ గానే ఉంటుంది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను ఉద్దేశించి మంత్రి నారాయణ చేసినట్లుగా భావిస్తున్న 'జీరో' వ్యాఖ్యలు టీడీపీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. పవన్ కల్యాణ్ గెలుపు కోసం తన సీటును త్యాగం చేసిన వర్మకు, జనసైనికులు, కొందరు కూటమి నాయకుల నుంచి ఇప్పటికే అవమానాలు ఎదురవుతున్నాయి. తాజాగా మంత్రి నారాయణ వ్యాఖ్యలతో పిఠాపురం టీడీపీలో అసంతృప్తి తీవ్రస్థాయికి చేరింది.పిఠాపురం టీడీపీలో వర్మ బలమైన నేతగా గుర్తింపు పొందారు. గతంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన రికార్డు ఆయనకుంది. 2024 ఎన్నికల్లో కూటమి ఒప్పందంలో భాగంగా ఈ సీటు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కేటాయించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలు, ముఖ్యంగా ఎమ్మెల్సీ పదవి హామీతో వర్మ తన సీటును త్యాగం చేశారు. పవన్ కల్యాణ్ విజయం కోసం ఆయన, ఆయన అనుచరులు క్రియాశీలకంగా పనిచేశారు. అయితే, ఎన్నికల ఫలితాల తర్వాత పిఠాపురంలో టీడీపీ-జనసేన శ్రేణుల మధ్య సమన్వయం లోపించింది. ముఖ్యంగా వర్మకు, ఆయన అనుచరులకు జనసైనికుల నుంచి సరైన గౌరవం దక్కలేదనే ఆరోపణలు వచ్చాయి. జనసేన నేత, పవన్ సోదరుడు నాగబాబు వంటి నాయకులు సైతం పరోక్షంగా వర్మను ఉద్దేశించి సెటైర్లు వేయడం ఈ వివాదానికి ఆజ్యం పోసింది. అధిష్ఠానం ఆదేశాలకు కట్టుబడి వర్మ మౌనం వహించినప్పటికీ, ఆయన వర్గీయుల్లో అసహనం పెరిగింది., మంత్రి నారాయణ కొందరితో మాట్లాడినట్లుగా చెబుతున్న ఒక ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ ఆడియోలో, పిఠాపురంలో కూటమిలో జరుగుతున్న అంతర్గత విభేదాల గురించి ప్రస్తావిస్తూ? "వర్మ చాలా దూకుడు ఉన్న వ్యక్తి. పవన్ కల్యాణ్ గెలిచిన తర్వాత, మన పార్టీ నేత (వర్మ)తో వాళ్లకు (జనసైనికులకు) ఘర్షణ జరుగుతోంది. గత మూడు నాలుగు నెలల నుంచి అతన్ని (వర్మను) జీరో చేశాం" అన్నట్టుగా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు వర్మకు తీవ్ర ఆగ్రహం తెప్పించాయి. తాను చంద్రబాబు, లోకేశ్‌ల ఆదేశాల మేరకే మౌనంగా ఉన్నానని, పార్టీ బలోపేతం కోసమే ఎటువంటి విమర్శలకూ సమాధానం చెప్పడం లేదని వర్మ స్పష్టం చేశారు. "ఎవడో కర్మ అంటే నాకేంటి, ఎవడో గడ్డిపరక అంటే నాకేంటి. వర్మ అంటే ఏమిటో పిఠాపురం ప్రజానీకానికి తెలుసు" అంటూ మంత్రి నారాయణపై పరోక్షంగా సెటైర్లు వేశారు. తాను టీడీపీలో పిల్లర్ లాంటి వాడినని కూడా స్పష్టం చేశారు.వివాదం పెద్దదై, కూటమిలో ప్రకంపనలు సృష్టించడంతో మంత్రి నారాయణ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. తన మాటలను వక్రీకరించారని, తాను పిఠాపురంలో టీడీపీ, జనసేన మధ్య ఉన్న విభేదాలను 'జీరో' చేశామని మాత్రమే చెప్పానని వివరణ ఇచ్చుకున్నారు. సోషల్ మీడియాలో కట్ అండ్ పేస్ట్ చేసి ప్రచారం చేశారని మండిపడ్డారు. ఈ అంశంపై విశాఖ పర్యటనలో ఉన్న మంత్రి నారాయణను వర్మ కలిసి చర్చించారు. ఈ భేటీ తర్వాత వర్మ మాట్లాడుతూ.. మంత్రి నారాయణపై వస్తున్న వార్తలు అసత్య ప్రచారాలని కొట్టిపారేశారు. పేటీఎం బ్యాచ్ చేసే అసత్య



ప్రచారాలను నేను పట్టించుకోనని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన సమన్వయంతోనే పనిచేస్తున్నాయని, మంత్రి నారాయణ కాకినాడ జిల్లాలో వారధిగా పనిచేస్తున్నారని వర్మ ప్రకటించడం గమనార్హం.మొత్తంగా, మంత్రి నారాయణ వ్యాఖ్యలు కూటమిలోని వర్గపోరును ముఖ్యంగా టీడీపీ పరిస్థితిని మరోసారి బట్టబయలు చేశాయి. వర్మ త్యాగాన్ని కొందరు నాయకులు తేలికగా తీసుకుంటున్నారనే భావన టీడీపీ శ్రేణుల్లో బలపడింది. హైకమాండ్ జోక్యంతో ఈ వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినప్పటికీ, వర్మ విషయంలో అధిష్ఠానం హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవి, ఆయనకు దక్కాల్సిన గౌరవం లభించకపోతే పిఠాపురం టీడీపీలో అసంతృప్తి రాజుకునే ప్రమాదం లేకపోలేదు. ఈ పరిణామాలు కూటమి సమన్వయానికి సవాల్‌గా నిలుస్తున్నాయి.

# ఎంపీగానే రాఘవరెడ్డి పోటీ...!



**ఒంగోలు, అక్టోబరు 22, లక్ష్యం న్యూస్**

ఊహించిందే జరిగింది. ఒంగోలు ప్రజలకు అంతో క్లారిటీ ఉంది. ఆయన కూడా అదును చూసి ప్రకటన చేశారు. బర్త్ డే సందర్భంగా..సంచలన స్టేట్‌మెంట్ ఇచ్చారు ఒంగోలు టీడీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని అంటూనే..తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి ఒంగోలు నుంచి ఎంపీగా పోటీ చేస్తారని తెలిపారు. చంద్రబాబు ఆదేశాల ప్రకారమే గత ఎన్నికల్లో తాను పోటీ చేశానని చెప్పుకొచ్చారు.మాగుంట కుటుంబ రాజకీయ వారసుడిగా రాఘవరెడ్డిని రంగంలోకి దింపాలని శ్రీనివాసులు రెడ్డి ఎప్పటి నుంచో ఆరాటపడుతున్నారు. వయస్సు మీద పడుతుండటంతో తన కుటుంబ వారసుడిని రంగంలోకి దింపేందుకు ఇదే కరెక్ట్ సమయమని భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికల్లోనే టీడీపీ నుండి తన కుమారుడిని ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దింపేందుకు శతవిధాలా ప్రయత్నించారు ఎంపీ మాగుంట. మొన్నటి సారి ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డి, గిద్దలూరు లేదా దర్శి అసెంబ్లీ నుంచి మాగుంట కుమారుడు రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రచారం నడిచింది. కానీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు రాఘవరెడ్డి ఆసక్తి చూపలేదట.టీడీపీ అధిష్ఠానం రాఘవరెడ్డిని ఎంపీ అభ్యర్థిగా పరిగణలోకి తీసుకున్నా.. సర్వేల్లో మాగుంట శ్రీనివాసులురెడ్డికే ప్రజలు ఓటేశారని ఆయన వైపే మొగ్గు చూపారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రాఘవరెడ్డిపై ఆరోపణలు..అరెస్టులు వంటి కీలక పరిణామాలతో తప్పని పరిస్థితుల్లో మాగుంటనే బరిలో దింపింది టీడీపీ అధిష్ఠానం. ఓవైపు వయోభారం..మరోవైపు తన కుమారుడి పొలిటికల్ ఎంట్రీ కోసం ఆశపడుతున్న మాగుంట శ్రీనివాసులురెడ్డి..తన తనయుడు రాజకీయ అరంగేట్రానికి ఇదే సరైన టైమ్ అని భావిస్తున్నారట. తాను రాజకీయాల్లో యాక్టీవ్‌గా ఉన్నప్పుడే తన కుమారుడిని వారసుడిగా లైన్‌లోకి దింపి తమ కుటుంబ చరిష్మాను నిలబెట్టుకోవాలని పట్టుదలతో ఉన్నారట మాగుంట. దీంతో జన్మదిన వేడుకల సందర్భంగా తన మనసులో మాటను మరోసారి బయటపెట్టారు ఎంపీ మాగుంట.రాఘవరెడ్డి ఇప్పటికే పొలిటికల్‌గా యాక్టీవ్‌గా ఉంటున్నారు. తన తండ్రి శ్రీనివాసులురెడ్డి రాజకీయ వ్యవహారాలతో పాటు వ్యాపారాల్లో చేదోడువాదోడుగా ఉంటూ అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. గత ఎన్నికల టైమ్‌లో కూడా రాఘవరెడ్డి ప్రచారం చేశారు. మాగుంట చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒంగోలు పార్లమెంట్ సెగ్మెంట్‌లోని ఏడు నియోజకవర్గాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. గత ఎన్నికల తర్వాత కూడా యాక్టీవ్‌గా ఉంటూ వస్తున్నారు రాఘవరెడ్డి. నియోజకవర్గాల వారీగా నేతలను కలుస్తూ..సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపుతున్నారు. అటు యువతతో..ఇటు సీనియర్ నేతలతో కోఆర్డినేట్ చేసుకుంటూ అందరికీ దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు.ఫ్యామిలీకి 30 ఏళ్ల పొలిటికల్ ట్రాక్ రికార్డు ఉంది. మాగుంట శ్రీనివాసులరెడ్డి తన సోదరుడు మాగుంట సుబ్బిరామిరెడ్డి మరణం తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయాల్లోకి వచ్చారు. 1998, 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఒంగోలు నుంచి ఎంపీగా విజయం సాధించారు. 2014 ఎన్నికలప్పుడు మాగుంట కాంగ్రెస్ పార్టీకి రిజైన్ చేసి టీడీపీలో చేరి 2014లో ఒంగోలు ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత 2015లో ప్రకాశం జిల్లా స్థానిక సంస్థల తరుపున ఎమ్మెల్సీగా గెలిచారు. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి..2024 ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీచేసి గెలిచారు మాగుంట శ్రీనివాసులురెడ్డి. ఇక ఇప్పుడు తన ఫ్యామిలీ రాజకీయ వారసత్వాన్ని కంటిన్యూ చేసేందుకు కొడుకు రాఘవరెడ్డిని బరిలోకి దింపేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. మరి మాగంటి వారసుడిగా రాఘవరెడ్డి పాలిటిక్స్‌లో ఎంతవరకు రాణిస్తారో చూడాలి మరి.

# రైల్వే టిక్కెట్ రీ షెడ్యూల్ అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 22. లక్ష్యం న్యూస్**

దేశంలో ప్రతిరోజూ కోట్లాది మంది ప్రజలు రైలులో ప్రయాణం చేస్తున్నారు. ఈ ప్రయాణికుల కోసం రైల్వే శాఖ వేలాది రైళ్లను నడుపుతోంది. తద్వారా ప్రజలు తక్కువ ఖర్చుతో సులభంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. అయితే, కొన్నిసార్లు ప్రయాణం ఫిక్స్ చేసుకున్నాక అనుకోకుండా మీ జర్నీ ప్లాన్ మారుతుంది. అతి కష్టమ్మీద బుక్ చేసుకున్న టికెట్ రద్దు చేసుకుంటే మళ్లీ బుక్ చేసుకోవడం కష్టమే. అందుకే మీరు టిక్కెట్‌ను క్యాన్సిల్ చేసుకోవలసిన అవసరం లేదని రైల్వేశాఖ చెబుతోంది. టికెట్ క్యాన్సిల్ సమస్యను పరిష్కరించడానికి, భారత రైల్వేశాఖ ఇప్పుడు ఒక కొత్త నియమాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం, మీ జర్నీ తేదీ మారితే, టికెట్‌ను క్యాన్సిల్ చేయవలసిన అవసరం లేదు. మీరు ఇదివరకు బుక్ చేసుకున్న టికెట్‌తో మరేదైనా తేదీలో ప్రయాణించవచ్చు. అయితే రైల్వేశాఖ ఇందుకోసం కొన్ని షరతులు విధించింది. ఈ కొత్త నియమం ఎలా పని చేస్తుంది, ఎవరికి ప్రయోజనం చేకూరుస్తుందో ఇక్కడ తెలుసుకోండి. టికెట్ బుకింగ్ సిస్టమ్‌లో పెద్ద మార్పులు చేయడానికి భారతీయ రైల్వేశాఖ సిద్ధమవుతోంది. ఇప్పుడు ప్రయాణికులు టికెట్‌ను రద్దు చేయకుండా, వారి ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు. ఉదాహరణకు.. మీరు నవంబర్ 20న రైలు టికెట్ బుక్ చేసుకుంటే, జర్నీని నవంబర్ 22కి వాయిదా వేసుకోవాల్సి వస్తే.. అదే టికెట్‌ను రీషెడ్యూల్ చేయవచ్చు. ఈ సౌకర్యం ఎఖీఉఅ పోర్టల్ లేదా యాప్ ద్వారా బుక్ చేసుకున్న కన్ఫర్మ్ టిక్కెట్‌లకు మాత్రమే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రైల్వే ప్రయాణికులు పాత టికెట్‌ను రద్దు చేసుకుని, కొత్త టికెట్‌ను బుక్ చేసుకుంటున్నారు. తద్వారా టికెట్ క్యాన్సిల్ ఛార్జీలు చెల్లించాలి. కొత్త రూల్ ద్వారా ఈ ఇబ్బంది ఉండదు. కొత్త తేదీలో రైలు ఛార్జీలు ఎక్కువగా ఉంటే, ప్రయాణికుడు పెరిగిన ఛార్జీల వ్యత్యాసాన్ని చెల్లించాలి. ఈ మార్పు ప్రయాణికులకు రైల్వే డిజిటల్ సేవలను మరింత సౌకర్యవంతంగా చేస్తుంది.ఈ కొత్త నియమం ప్రయాణికులకు టికెట్ రద్దు చేయకుండా, వినియోగించుకునేందుకు ఉపశమనం కలిగిస్తుంది. చాలాసార్లు అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణాన్ని వాయిదా వేసుకుంటారు. దీనివల్ల టికెట్‌ను రద్దు చేస్తే 25 శాతం నుండచి 50 శాతం వరకు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో మరీ ఆలస్యమైతే ఎలాంటి రీఫండ్ కూడా ఉండదు. ఇకనుంచి రైల్వే ప్రయాణికులు తమ టికెట్‌ను రద్దు చేయకుండా ప్రయాణించాలని యోచిస్తోంది. అందుకు బదులుగా ట్రావెల్ డేట్ అప్‌డేట్ చేసుకుంటే సరిపోతుంది. రైల్వేశాఖ కొత్త రూల్ ద్వారా ప్యాసింజర్స్ సమయం, డబ్బు రెండు ఆదా అవుతాయి. కొత్త తేదీలో అదే సీటు మళ్లీ కన్ఫర్మ్ అవుతుందని కాదు. సీటు లభ్యత ఆధారంగా టికెట్ నెంబర్ మారుతుంది. నివేదికల ప్రకారం, రైలు మిస్ అయిన సందర్భంలో కూడా ప్రయాణికులకు పాక్షిక రీఫండ్ ఇవ్వాలని ప్లాన్ చేస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా విడుదల కాలేదు.

## పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

**న్యూఢిల్లీ లక్ష్యం న్యూస్**

యూపీలోని మథుర సమీపంలో మంగళవారం రాత్రి ఘోర రైలు ప్రమాదం జరిగింది. ఢిల్లీ-ఆగ్రా రైలు మార్గంలోని చౌముహన్ ప్రాంతంలో, బొగ్గుతో వెళు తున్న ఒక గూడ్స్ రైలుకు చెందిన 2 బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటన కారణంగా ఢిల్లీ-ఆగ్రా, ఢిల్లీ-ముంబై వంటి ప్రధాన రైలు మార్గాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు.

# మూడేళ్ల ముందు నుంచే ప్రచారం..!

**విజయవాడ, అక్టోబరు 22, లక్ష్యం న్యూస్**

ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల టైమ్ ఉంది. కానీ రేపో మాపో ఎలక్షన్ అన్నట్లుగా..సీఎం చంద్రబాబు అప్పుడే ప్రచారం స్టార్ట్ చేశారు. ఎక్కడికి వెళ్లినా మీ ఓటు మాకేనని అభ్యర్థిస్తున్నారు. ప్రతీ అంశంలో ప్లస్‌లు, మైనస్‌లు బేరీజు వేసుకుని మరీ ముందుకెళ్తున్నారు. కూటమిలో గ్యాప్ రాకుండా..ప్రజల్లో ప్రభుత్వంపై బ్యాడ్ నేమ్ రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే..ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు.రేపే నోటిఫికేషన్. పది రోజుల్లో ఎలక్షన్స్. ఈ ఎన్నికలు చాలా కీలకం అన్నట్లుగా ఉంది ఏపీ రాజకీయం. ఇష్యూ ఏదైనా..టాపిక్ మరేదైనా అధికార, విపక్షాలు ప్రతీదాన్ని అడ్వాంటేజ్‌గా మల్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు పొలిటికల్ స్టెప్పులు ఆసక్తికరంగా మారాయి. కూటమిగా అధికారంలోకి వచ్చి 15 నెలలు అయిందో లేదో..అప్పుడే రాబోయే ఎన్నికల కసరత్తును స్పీడప్ చేశారు.ఏపీలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు 2029 మేలో జరుగుతాయి. అప్పటివరకు పాలన చూసుకుంటూ నెట్టుకురావొచ్చు. కానీ నాలుగోసారి సీఎంగా బాబు ప్రమాణం చేసిన మరుసటి రోజు నుంచే..రేపటి కోసం ఫ్యూచర్ ప్లాన్ నడుస్తూనే ఉంది. రేపే ఎన్నికలు ఉన్నాయా అన్నట్లుగా..కార్యక్రమాలు..కూటమి ప్రభుత్వ పాలన..సంక్షేమ పథకాలు..ఇలా అన్నీ బ్యాలెన్స్ చేస్తున్నారు. ఎక్కడికెళ్లినా కూటమికి వెన్నుదన్నుగా ఉండాలని ప్రజలను కోరుతున్నారు. మళ్లీ వైసీపీ వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఉదాహరణలతో మరీ చెబుతున్నారు. ఏ పథకం అయినా కార్యక్రమం అయినా జనం మధ్యనే చేస్తున్నారు.ఇక ఇప్పటికే సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్ అంటూ డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసింది కూటమి. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి సీఎం చంద్రబాబే గ్రౌండ్‌లోకి దిగేందుకు రెడీ అవుతున్నారు. నవంబర్ నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తాను అని బాబు ప్రకటించేశారు. ప్రజల దగ్గరికే వెళ్లి పథకాల అమలుపై ఆరా తీయాలని..అలా అయితే ఏవైనా లోటు పాట్లు ఉంటే సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అప్పటి దాకా ప్రజల మధ్యనే ఉండేలా ప్రణాళిక రచిస్తున్నారట.పబ్లిక్ పల్స్‌ను పట్టుకోవడంలో చంద్రబాబు మార్క్ వేరే. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ. పైగా గ్రౌండ్ లెవల్‌లో ఏం జరుగుతుందో..జనం ఒపీనియన్ ఏంటో ఎప్పటికప్పుడు రిపోర్టులు తెప్పించుకుని స్టడీ చేయడం బాబుకు ముందు నుంచి అలవాటుగా ఉందట. ఎప్పటికప్పుడు సర్వేలు కూడా చేయించుకుంటూనే ఉన్నారు. వీటన్నింటికీ మించి ఫస్ట్ రిపోర్టులాగా..క్షేత్రస్థాయిలో పర్యటిస్తే..జనాల ఒపీనియన్ తెలుసుకోవచ్చని అనుకుంటున్నారట. ఇక 2029 ఎన్నికల్లో కూడా మొన్నటి లాగే..అద్భుతమైన విజయం సాధించాలంటే ఏమి చేయాలనేదానిపై గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు. విపక్షం ఇంకా ఫీల్డ్‌లోకి దిగకముందే ఓ అడుగు ముందుకేసి పబ్లిక్‌కు దగ్గర కావొచ్చని ప్లాన్ వేస్తున్నారట చంద్రబాబు.అటు వైసీపీ కూడా ఇన్ హౌజ్ మీటింగ్‌లో బిజీగా ఉంది. ఘోర పరాజయం..నేతల జంపింగ్‌లు..లీడర్ల అరెస్టులు..ఆ తర్వాత లిక్కర్ స్కామ్ కేసు..ఇలా వరుస ఇష్యూలతో స్ట్రగుల్స్ ఫేస్ చేసిన వైసీపీకి..ఈ మధ్యే ప్రభుత్వాన్ని కార్నర్ చేసేందుకు రెండు పెద్ద ఇష్యూస్ తగిలాయి. నకిలీ మద్యం వ్యవహారం.. మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై..స్ట్రాంగ్ వాయిస్ వినిపించి..ప్రొటెస్ట్‌లు, విమర్శలు..అలిగేషన్స్‌తో..కూటమి సర్కార్‌పై కాస్త గట్టిగానే వాయిస్ రేజ్ చేసి జనం దృష్టిని ఆకట్టుకోలిగింది.ఇలా ఎప్పటికప్పుడు ఇష్యూ బేస్డ్‌గా జనంలోకి వెళ్తూ..ఎన్నికల వ్యూహ రచనలో కూడా జగన్ బిజీగా ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. మిర్చి, మామిడి రైతుల పక్షాన జగన్ పర్యటనలు చేసి చర్చకు తెరలేపారు. లేటెస్ట్‌గా మెడికల్ కాలేజీ అంశాన్ని వైసీపీ చాలా బలంగా జనాల్లోకి తీసుకెళ్లింది. వైసీపీ నేతల మెడికల్ కాలేజీల టూర్లతో పాటు..మాజీ సీఎం జగన్ నర్సీపట్నంలో పర్యటించిన మెడికల్ కాలేజీ పీపీపీ విధానంపై కూటమి సర్కార్ తీరును తప్పుబట్టారు.ఇక జిల్లాల పర్యటన చేస్తానని గతంలోనే ప్రకటించిన ఫ్యాన్ పార్టీ అధినేత..ముందుగా నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ లీడర్, క్యాడర్‌కు భరోసా కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. మరోసారి రాష్ట్రవ్యాప్త పాదయాత్రకు కూడా జగన్ ప్లాన్ చేస్తున్నారని అంటున్నారు. అది ఎప్పుడు ఉంటుందో ఇప్పటికి క్లారిటీ లేదు. అయితే జిల్లాల టూర్ లేక పాదయాత్రకు సంబంధించి త్వరలో షెడ్యూల్ ఇచ్చి వైసీపీ కూడా ప్రజాక్షేత్రంలోకి దిగబోతోందట.అయితే ఫ్యాన్ పార్టీ ఇప్పటి నుంచే పబ్లిక్‌లోకి వెళ్లడమనేది అపోజిషన్ పార్టీగా వాళ్లకు తప్పదు. కానీ అధికారంలో ఉన్న కూటమి ఇప్పుడే అలర్ట్ అవడం.. క్షేత్రస్థాయి పర్యటనకు సీఎం చంద్రబాబు రెడీ అవుతుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది. మొత్తానికి ప్రభుత్వం మారి రెండేళ్లు కాకముందే ఏపీలో రాజకీయం రంజుగా మారేలా కనిపిస్తోంది.

# నక్వీకి వార్నింగ్.



**ముంబై, అక్టోబరు 22, లక్ష్యం న్యూస్**

పాకిస్తాన్ దేశమే కాదు.. అక్కడి పాలకులు కూడా దుర్మార్గులే. ఇది అనేక సందర్భాల్లో నిరూపితమైంది. ఇప్పుడు కూడా నిరూపితం అవుతోంది. చివరికి క్రికెట్ జట్టును పర్యవేక్షించే వ్యక్తులు కూడా దుర్మార్గంగానే వ్యవహరిస్తున్నారు. భారత్ మీద విషాన్ని కక్కుతున్నారు. ప్లేయర్లు మాత్రమే కాదు.. బోర్డును పర్యవేక్షించేవారు కూడా ఇలా వ్యవహరించడం పట్ల యావత్ క్రికెట్ ప్రపంచం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.ఇటీవల ఆసియా కప్ జరిగింది. ఇందులో టీమిండియా ఫైనల్ మ్యాచ్లో పాకిస్తాన్ జట్టుపై అద్భుతమైన విజయం సాధించింది. ట్రోఫీ అందుకునే విషయంలో టీమిండియా నిరసన వ్యక్తం చేసింది. పహల్గాం దాడి, సరిహద్దు వద్ద ఉద్రిక్తతలు వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని టీమిండియా ఎసిసి చీఫ్, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ అందుకోవడానికి ఆసక్తిని ప్రదర్శించలేదు. టీమిండియా ప్లేయర్ల నిరసన నేపథ్యంలో ఎసిసి చీఫ్ ఆసియా కప్, మెడల్స్ తన వెంట తీసుకొని పోయారు.నఖ్వీ వ్యవహరిస్తున్న తీరు పట్ల భారత క్రికెట్ మేనేజ్మెంట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆసియా కప్ ఫైనల్ జరిగిన రెండు రోజుల తర్వాత ఎసిసి ఎజిఎం సమావేశంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాదు ఎసిసి చీఫ్ కు గట్టి హెచ్చరికలు పంపించింది. ట్రోఫీ సరైన విధానాల్లో పంపించాలని.. లేకపోతే పర్యవసనాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. కాదు అధికారిక ఈమెయిల్ ద్వారా కూడా సందేశం పంపించింది. అయితే ఇప్పటివరకు ఏసీసీ చీఫ్ నుంచి ఎటువంటి ప్రత్యుత్తరం రాలేదు. దీంతో ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలికి తెలియజేస్తామని ఇప్పటికే భారత క్రికెట్ యాజమాన్యం ప్రకటించింది. ట్రోఫీని తమ వద్దకు ఎలా రప్పించుకోవాలో తెలుసని.. ఎందుకు దశలవారీగా ముందుకు సాగుతామని భారత క్రికెట్ యాజమాన్య ప్రకటించింది.. అయితే ఎసిసి కార్యాలయంలో భారత జట్టుకు ట్రోఫీ అందించడానికి తాను సిద్ధంగా ఉన్నానని నఖ్వీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఎసిసి చీఫ్ గా మాత్రమే కాకుండా, నఖ్వీ పాకిస్తాన్ మంత్రిగా కూడా ఉన్నారు. దీంతో అతని చేతుల మీదుగా ఎట్టి పరిస్థితుల్లో ట్రోఫీని తీసుకునే పరిస్థితి లేదని బీసీసీ స్పష్టం చేసింది. అయితే అంతర్జాతీయ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం ఆసియా కప్ దుబాయ్ లోని ఏసీసీ కార్యాలయంలోనే ఉందని తెలుస్తోంది. అయితే ఆ ట్రోఫీని తన అనుమతి లేకుండా బయటికి తరలించకూడదని.. ఇతరులకు అప్పగించకూడదని నఖ్వీ ఆదేశాలు జారీ చేయడం విశేషం.

# నవంబర్ లో టాలీవుడ్ ట్రీట్స్

**ముంబై, అక్టోబరు 22, లక్ష్యం న్యూస్**

నవంబర్ నెల టాలీవుడ్ కి ఎంతో స్పెషల్ కాబోతుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు,రాజమౌళి సినిమాకు సంబంధించిన ఒక కీలక అప్డేట్ గ్రాండ్ గా రివీల్ కాబోతుంది. దీని కోసం టాలీవుడ్ మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు మొత్తం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ ఈవెంట్ కి అవతార్ మూవీ డైరెక్టర్ జేమ్స్ కెమరూన్ కూడా రాబోతున్నారని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్. ఆ రోజు ఆయన చేత టైటిల్ ని రివీల్ చేయించడమే కాకుండా, ఒక గ్లింప్స్ వీడియో ని కూడా విడుదల చేయించబోతున్నారట. దీని తర్వాత ప్రభాస్, రామ్ చరణ్ వరుసగా తమ అభిమానులకు ట్రీట్ ఇవ్వబోతున్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'రాజా సాబ్' మూవీ షూటింగ్ లో బిజీ గా ఉన్న సంగతి తెలిసిందే. టాకీ పార్ట్ మొత్తం పూర్తి అయ్యింది కానీ, సాంగ్స్ చిత్రీకరణ మాత్రం బ్యాలన్స్ ఉండిపోయింది.ప్రస్తుతం ఆ సాంగ్స్ చిత్రీకరణ పనిలో ఉంది మూవీ టీం. అందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు కూడా సోషల్ మీడియా లో లీకై బాగా వైరల్ అయ్యాయి. ఇదంతా పక్కన పెడితే ఈ సినిమాలోని మొదటి లిరికల్ వీడియో సాంగ్ ని నవంబర్ మొదటి వారం లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు అట. ఓజీ మూవీ మ్యూజిక్ తో యూత్ ఆడియన్స్ ని ఒక ఊపు ఊపిన థమన్, ఈ చిత్రానికి కూడా సంగీతం అందించాడు. ప్రభాస్ కి మొట్టమొదటిసారి పనిచేయడంతో ది బెస్ట్ ఇచ్చేందుకు అన్ని విధాలుగా ప్రయత్నం చేసాడట థమన్. మొదటి పాటతోనే సిక్సర్ ని కొట్టాలి, ఆడియన్స్ దృష్టిని ఆకర్షించాలి అనే లక్ష్యం తో ఉంది మూవీ టీం. అందుకు తగ్గట్టు గానే మొదటి పాటని డిజైన్ చేశారట. ఇందులో ప్రభాస్ డ్యాన్స్ కూడా మేజర్ హైలైట్ గా ఉండబోతుందని టాక్.మరోపక్క గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కూడా తన అభిమానులకు స్వీట్ సర్ప్రైజ్ ఇవ్వబోతున్నాడు. ప్రస్తుతం బుచ్చి బాబు తో ఆయన 'పెద్ది' అనే చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకు ఏఖీ రెహమాన్ మ్యూజిక్ ని అందిస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన మొదటి లిరికల్ వీడియో సాంగ్ ని కూడా నవంబర్ నెలలోనే విడుదల చేయబోతున్నారట. అలా నవంబర్ లో స్టార్ హీరోల సినిమాలు విడుదల కాకపోయినా, వాళ్ళ కొత్త సినిమాలకు సంబంధించిన అప్డేట్స్ తో అభిమానులను వరుసగా ఉక్కిరిబిక్కిరి చేయబోతున్నారు. 'రాజా సాబ్' చిత్రం జనవరి 9 న విడుదల కాబోతుండగా, 'పెద్ది' చిత్రం మార్చి 26 న విడుదల కాబోతుంది.

# అలజడి రేపుతున్న కొలికపూడి..!

**విజయవాడ అక్టోబరు 22, లక్ష్యం న్యూస్**

టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ మరోసారి అలజడి రేపారు. తిరువూరులో ఆయన మాట్లాడుతూ ఎంపీ కేశినేని చిన్నిపై తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ఇద్దరి మధ్య ఉన్న విభేదాలు మరోసారి రచ్చకెక్కాయి. మరోవైపు కొలికపూడిపై టీడీపీ నేతలు ధ్వజమెత్తుతున్నారు. ప్రశాంతంగా ఉన్న తిరువూరులో కావాలనే కలకలం రేపుతున్నారని మండిపడుతున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిని టార్గెట్ చేస్తూ కొలికపూడి తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ పదవులు అమ్ముకుంటూ అవినీతి పాల్పడుతున్నారని మండిపడ్డారు. గతంలో పార్టీ పదవులు ఇచ్చేందుకు క్షేత్రస్థాయిలో లీడర్లు తిరిగే వాళ్లని ఇప్పుడు ఎంపీ కార్యాలయంలోనే కూర్చొని పదవులు డబ్బులు ఇచ్చే వాళ్లకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. రేషన్ మాఫియా, ఇసుకు మాఫియా నడుపుతూ పార్టీ పదవులు అమ్ముకుంటున్నారని



అన్నారు. ఎంపీ కార్యాలయంలోని మూల్పూరి కిశోర్ చేస్తున్న దందాతో పార్టీ నేతలకు అన్యాయం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ కార్యాలయం కేంద్రంగా సాగుతున్న దందాను అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు కొలికపూడి. ఈ నెల 24న రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు. తిరువురులో జరుగుతున్న పరిణామాలు వివరిద్దామని కార్యకర్తలకు సూచించారు. అయితే ఎంపీపై కొలికపూడి చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. దీంతో కొలికపూడిపై టీడీపీ నేతలు మండిపడుతున్నారు. ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో రాజకీయ అలజడి రేపుతున్నారని ఆగ్రహంతో ఉన్నారు. కొలికపూడి మద్యం దుకాణాల నుంచి నెల నెల వసూళ్లు చేస్తున్నారని, మట్టి మాఫీయను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగుల బదిలీల కోసం కూడా కొలికపూడి డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కూడా కొలికపూడి ఏదో రకంగా వార్తాల్లో ఉంటూ వస్తున్నారు. పార్టీలో తిరుగుబాటు చేస్తూ, ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ ఇప్పటికే అధిష్ఠానం వద్ద పలుమార్పులు క్లాస్‌లు కూడా తీసుకున్నారు. ఇప్పుడు మరో కొత్త వివాదంతో మరోసారి సంచలనంగా మారుతున్నారు. పలు మార్లు చంద్రబాబు, ఇతర నేతలు పిలిచి ఆయనకు హితబోధ చేశారు. కానీ ఆయనలో మార్పు కనిపించలేదు.

# చెత్తతో కరెంట్ తయారీ

**తిరుపతి, అక్టోబరు 22, లక్ష్యం న్యూస్**

తిరుపతిలో చెత్తతో కరెంటు తయారు చేసే ప్లాంట్ మళ్లీ మొదలైంది! 2016లో ఆగిపోయిన ఈ ప్రాజెక్టును ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ముందుకు తెచ్చింది. 33 ఎకరాల్లో 12 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు మంత్రి ఆదేశాలతో కసరత్తు చేస్తున్నారు. చెత్తను వేరు చేసి, మండించి, విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. దీనితో తిరుపతి చెత్త సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆశిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. తిరుపతి సమీపంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటుకు మళ్లీ ప్రయత్నాలు మొదలయ్యాయి. 2016లో రూ.100 కోట్లతో 12 మెగావాట్ల సామర్థ్యంతో ఈ ప్లాంట్ పెట్టాలని అనుకున్నారు. అప్పట్లో జిందాల్ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం కూడా జరిగింది. కానీ స్థలం దొరక్క ఆగిపోయింది.. దీంతో ఆ ప్రాజెక్ట్ అక్కడితో ఆగిపోయింది. ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఈ ప్రాజెక్టును మళ్లీ ముందుకు తెచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి క్లస్టర్ పరిధిలో 33 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని జులైలో ఆదేశాలు ఇచ్చింది. పురపాలక శాఖ మంత్రి నారాయణ కూడా ఈ విషయంలో ఆలస్యం చేయొద్దని అధికారులకు సూచించారు. దీంతో అధికారులు ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్లాంట్ వస్తే తిరుపతిలో చెత్త సమస్యకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారు.తిరుపతి సమీపంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు చేస్తే.. ఈ ప్లాంట్‌లో, ముందుగా చెత్త బరువును తూకం వేస్తారు. ఆ తర్వాత, అందులోని లోహాలు, కరగని ప్లాస్టిక్, టైర్లు, గాజు వస్తువులు, భవనాల వ్యర్థాలు వంటి వాటిని వేరు చేస్తారు. మండేందుకు అనువైన చెత్తను ఒక నిల్వ కేంద్రంలో (స్టోరేజ్ పిట్) నింపుతారు. ఈ నిల్వ కేంద్రంలో ఏడు వేర్వేరు భాగాలు ఉంటాయి. ప్రతి రోజు ఒక భాగంలో చెత్తను నిల్వ చేయడం ద్వారా, దానిలోని తడి శాతాన్ని తగ్గిస్తారు . ఎనిమిదో రోజున, ఆటోమెటిక్ క్రేన్ల సహాయంతో స్టోరేజ్ పిట్ నుంచి చెత్తను బాయిలర్‌లోకి పంపుతారు. బాయిలర్‌లో చెత్తను మండించడం వల్ల అందులోని నీరు ఆవిరిగా మారుతుంది. ఈ ఆవిరి శక్తిని ఉపయోగించి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. ఉత్పత్తి అయిన విద్యుత్తును బాయిలర్ పక్కనే ఉన్న స్విచ్ యార్డుకు పంపిస్తారు. అక్కడి నుంచి, ఈ విద్యుత్తును ఏపీఎస్పీడీసీఎల్ గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారు.ఈ విధంగా, వ్యర్థాలను ఉపయోగకరమైన విద్యుత్తుగా మార్చే ప్రక్రియ జరుగుతుంది. ఈ పద్ధతి పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, విద్యుత్ అవసరాలను తీర్చడంలో కూడా సహాయపడుతుంది. చెత్తను వేరు చేయడం, నిల్వ చేయడం, ఆపై మండించి విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. చెత్తను బాయిలర్‌లో కాల్చినప్పుడు, వెలువడే వాయువులను ఫ్లూగ్యాస్ క్లీనింగ్ పద్ధతిలో శుద్ధి చేస్తారు. ఈ ప్రక్రియలో స్లాక్డ్ లైమ్, యాక్టివేటెడ్ కార్బన్ వంటివి వాడతారు. శుద్ధి చేసిన వాయువులను 65 మీటర్ల ఎత్తులో



ఉన్న పొగగొట్టం ద్వారా బయటకు వదులుతారు. చెత్తను కాల్చగా 14 శాతం ఫ్లైయాష్ మిగులుతుంది. ఈ ఫ్లైయాష్‌తో రోజుకు 7500 ఇటుకలు తయారు చేయవచ్చు. ఇలా చేయడం వల్ల వ్యర్థాల నిర్వహణతో పాటు, ఇటుకల తయారీకి అవసరమైన ముడిసరుకు కూడా లభిస్తుంది.కర్నూలు సభలో ఆసక్తికర సన్నివేశాలుతిరుపతి, చంద్రగిరి పరిసరాల్లో 12 మెగావాట్లతో ఈ పవర్ ప్లాంట్ ప్లాన్ చేస్తున్నారు. రోజుకు 600 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు అవసరం అవుతాయి. తిరుపతి నగరంలో పోగయ్యే చెత్త 227 మెట్రిక్ టన్నులు ఉంటుంది. ప్లాంటుకు రోజుకు 90 మెట్రిక్ టన్నుల చెత్త తరలిస్తారు.. మిగతాది తిరుపతి పరిసరాల నుంచి సేకరిస్తారు.ప్లాంటుకు రోజుకు 500 కేఎల్‌డీ నీళ్లు అవసరం అవుతాయి అంటున్నారు. మొత్తం మీద పవర్ ప్లాంట్ ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి.

# 66వేలపెట్టుబడి.. 660 రూపాయిల ఆదాయం

**ముంబై, అక్టోబరు 22, లక్ష్యం న్యూస్**

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉల్లి రైతులకు కోయకుండానే కన్నీళు వస్తున్నాయి. పెట్టిన పెట్టుబడిలో పదో వంతు కూడా వారి చేతికి రావడం లేదు. కనీసం పంటను మార్కెట్‌కు తరలించిన ఖర్చులు కూడా రాకపోవడంతో.. అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినడం.. చేతికొచ్చిన ఆ మాత్రం పంటకు రేటు లేకపోవడంతో భారీ నష్టాలను చవిచూస్తున్నారు. మరికొందరు రైతులు.. పంటను కోసి, వాటిని మార్కెట్‌కు తీసుకెళ్లినా ఆ ఖర్చులు కూడా రావడం లేదని.. పంటను కోయకుండా అలాగే పొలాల్లో వదిలేస్తున్నారు.మహారాష్ట్ర రైతు సుదామ్ ఇంగ్లే ఉల్లి సాగు కోసం రూ.66 వేల పెట్టుబడి పెట్టారు. భారీ వర్షాల కారణంగా పంట దెబ్బతినడంతో.. 7.5 క్వింటాళ్ల ఉల్లి పంట మాత్రమే వచ్చింది. ఆ ఉల్లి పంటను మార్కెట్‌కు తరలించగా.. రవాణా ఖర్చులు పోను ఆయనకు కేవలం రూ. 664 మాత్రమే మిగిలాయి. పెట్టుబడి కూడా తిరిగి రాకపోవడంతో ఆవేదన చెందిన సుదామ్ ఇంగ్లే.. మిగిలిన పంటను అమ్మడం కంటే పొలానికి ఎరువుగా మార్చడమే మేలు అని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ఎడతెరిపి లేని వర్షాలు, ధరలు భారీగా పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని.. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రైతుల ఆత్మహత్యలు పెరుగుతాయని తీవ్ర హెచ్చరికలు చేశారు. ఈ దయనీయ పరిస్థితి మహారాష్ట్రలోని ఉల్లి, టమోటా, సోయాబీన్ వంటి అనేక పంటలు సాగు చేసే రైతులందరిదీ అని ఈ వార్త తెలియజేస్తోంది. పంట కోసం ఆరుగాలం శ్రమించిన అన్నదాతలకు ఈసారి మిగిలింది కన్నీరేనని తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతోంది. పెట్టుబడి ఖర్చులు కూడా తిరిగి రాకపోగా.. కనీసం మార్కెట్‌కు పంటను తరలించిన రవాణా ఖర్చులూ దక్కని దయనీయ పరిస్థితి మహారాష్ట్ర రైతన్నలను



తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది.మహారాష్ట్ర పూణే సమీపంలోని పురందర్‌కు చెందిన రైతు సుదామ్ ఇంగ్లే.. తన పొలంలో ఉల్లి సాగు కోసం సుమారు రూ.66 వేల ఖర్చు చేశారు. అయితే ఇటీవల కురిసిన ఎడతెరిపి లేని భారీ వర్షాల కారణంగా పంట పూర్తిగా దెబ్బతింది. అయినప్పటికీ.. కొంత భాగాన్ని కాపాడి దాన్ని బస్తాల్లో నింపి.. రూ.1,500 ఖర్చు చేసి పురందర్ మార్కెట్ యార్డుకు తరలించారు.అక్కడ 7.5 క్వింటాళ్ల ఉల్లిపాయలను విక్రయించగా.. రవాణా, లోడింగ్ ఖర్చులు (రూ. 1,065) పోను ఆయన చేతికి వచ్చింది కేవలం రూ. 664 మాత్రమే. అంటే రూ.66 వేలు ఖర్చు పెడితే కనీసం వెయ్యి రూపాయలు కూడా మిగలలేదు. ఆ రైతు అమ్మిన ఉల్లిపాయలు నష్టం ఆధారంగా కిలోకు రూ. 3, రూ. 2, రూ. 10 చొప్పున అమ్ముడుపోయాయని తెలుస్తోంది.తనకు జరిగిన నష్టాన్ని చూసి సుదామ్ ఇంగ్లే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక ఎకరం భూమి నుంచి వచ్చిన పంట మాత్రమేనని.. తనకు మరో ఒకటిన్నర ఎకరాల్లో ఉల్లి పంట ఉందని పేర్కొన్నారు. దాన్ని మార్కెట్‌కు తీసుకెళ్లి మరింత నష్టపోవడం కంటే.. రోటవేటర్ వేసి పొలానికి ఎరువుగా మార్చేస్తానని చెప్పారు. అమ్మడం కంటే అదే లాభదాయకమని వాపోయారు. తన లాంటి పెద్ద రైతుల పరిస్థితే ఇలా ఉంటే.. అప్పులు చేసి సాగు చేస్తున్న చిన్న రైతులు ఎలా బతకాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతాయని ఆయన హెచ్చరించారు. మహారాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు.. పడిపోతున్న ధరలు అన్నదాతల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఉల్లిపాయలు, టమోటాలు, బంగాళాదుంపల నుంచి దానిమ్మ, సీతాఫలం, సోయాబీన్ వరకు దాదాపు ప్రతీ పంట పండించిన రైతుకు ఈ సీజన్‌లో ఇలాంటి పరిస్థితే ఎదురైందని చెబుతున్నారు. నాసిక్ ప్రాంతంలో ఏకంగా 80 శాతం ఉల్లిపాయ పంట వర్షాల కారణంగా దెబ్బతినగా.. కాపాడిన పంట కూడా నాణ్యత లేకపోవడం వల్ల అతి తక్కువ ధరలకు అమ్ముడవుతోంది. చేతిలో డబ్బు లేకపోవడంతో రైతులు కొనుగోలు శక్తిని కోల్పోయారు. దీంతో గ్రామీణ మార్కెట్లలో దీపావళి కళ పూర్తిగా కరువైంది. నగరాల్లో మాత్రమే దీపావళి వేడుకలు జరుగుతున్నాయని.. పల్లెల్లో దీపం కొనుక్కోవడానికి కూడా డబ్బు లేదని పేర్కొంటున్నారు.రైతులు ప్రభుత్వ విధానాలను కూడా తప్పుబట్టారు. 2023లో ఉల్లి ధరలు పెరిగినప్పుడు కేంద్రం ఎగుమతులను నిషేధించడం వల్ల ఇతర దేశాలు అంతర్జాతీయ మార్కెట్‌ను ఆక్రమించాయని, దీనివల్ల భారతదేశం తమ ఎగుమతి వాటాను కోల్పోయిందని ఆరోపించారు. ధరలు పెరిగినప్పుడు ఎగుమతిని నిషేధించిన ప్రభుత్వం.. మార్కెట్ ధరలు కుప్పకూలినప్పుడు గిట్టుబాటు ధర ఇచ్చి ఉల్లి పంటను కొనుగోలు చేయదా అని ప్రశ్నించారు. వ్యవసాయం అంటే కష్టాల జీవితమేనా అని రైతులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. రైతులు గిట్టుబాటు ధర పొందగలిగితేనే రాష్ట్రంలో నేరాలు తగ్గుతాయని.. నిరుద్యోగ యువత నేరాల వైపు వెళ్లదని రైతు నాయకులు అభిప్రాయపడ్డారు.

# స్వదేశీ మంత్ర సక్సెస్

# 87 శాతం మంది చైనా వస్తువులకు 'నో'

**ముంబై, అక్టోబరు 22, లక్ష్యం న్యూస్**

ఈ సంవత్సరం దీపావళి భారత ఆర్థిక వ్యవస్థకు ఒక కొత్త వెలుగు ఇచ్చింది. దేశ మార్కెట్లు మునుపటి అమ్మకాల రికార్డులన్నింటినీ బద్దలు కొట్టాయి. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ నివేదిక ప్రకారం.. ఈ పండుగ సీజన్‌లో భారతదేశం రికార్డు స్థాయిలో రూ.6.05 లక్షల కోట్ల వ్యాపారాన్ని సృష్టించింది. ఈ నంబర్ చాలా పెద్దది, ఇది దేశ వ్యాపార చరిత్రలో అతిపెద్ద పండుగ అమ్మకంగా మారింది. ఈ అపూర్వమైన విజయం మార్కెట్లను పునరుజ్జీవింపజేయడమే కాకుండా "ఆత్మనిర్భర్ భారత్" స్ఫూర్తికి అద్భుతమైన విజయం కూడా. అయి పరిశోధన విభాగం నిర్వహించిన ఈ సర్వేలో దేశవ్యాప్తంగా 60 ప్రధాన నగరాలు, అన్ని రాష్ట్ర రాజధానులు, టైర్-2, టైర్-3 నగరాలు ఉన్నాయి.ఈ రికార్డు స్థాయి అమ్మకాల వెనుక ఉన్న అతిపెద్ద శక్తి ఒకల్ ఫర్ లోకల్ అనే చెప్పాలి. అంఇ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒకల్ ఫర్ లోకల్, స్వదేశీ దీపావళి కోసం ఇచ్చిన పిలుపు వ్యాపారులు, వినియోగదారులిద్దరినీ అపూర్వమైన రీతిలో ప్రేరేపించిందని అన్నారు. ప్రధాని విజ్ఞప్తి ప్రజలపై ఎంతగానో ప్రభావం చూపించింది. సర్వేలో పాల్గొన్న 87 శాతం మంది వినియోగదారులు విదేశీ, ముఖ్యంగా చైనీస్ ఉత్పత్తుల కంటే భారతీయ వస్తువులను కొనడానికే ఇష్టపడ్డారు. దీని ప్రత్యక్ష ఫలితంగా, చైనా ఉత్పత్తులకు డిమాండ్ బాగా తగ్గింది. గత సంవత్సరంతో పోలిస్తే భారతదేశంలో తయారైన వస్తువుల అమ్మకాలు 25 శాతం పెరిగాయని వ్యాపారులు స్వయంగా నివేదించారు. ఈ మార్పు కేవలం ఆర్థిక గణాంకాలు మాత్రమే కాదు, మార్కెట్‌ను మార్చిన జాతీయవాదం, స్వదేశీ గర్వం స్పష్టమైన తరంగాన్ని ప్రతిబింబిస్తుంది.

ఈ దీపావళి అమ్మకాలలో అత్యంత ఆసక్తికరమైన, ముఖ్యమైన అంశం ఏమిటంటే.. కార్పొరేట్యేతర వ్యాపారాలు ? మన సాంప్రదాయ మార్కెట్లు, చిన్న వ్యాపారులు రూ.6.05 లక్షల కోట్ల టర్నోవర్‌లో సుమారు 85 శాతం వాటాను కలిగి ఉన్నారు. ఈ గణాంకాలు భారతీయ రిటైల్ మార్కెట్ నిజమైన బలాన్ని, లోతైన మూలాలకు నిదర్శనం. పెద్ద ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు, మాల్స్ ఉన్నప్పటికీ, భారతదేశ సగటు వ్యాపారి ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచాడని ఇది రుజువు చేస్తోంది. గత సంవత్సరం దీపావళి మొత్తం రూ.4.25 లక్షల కోట్ల వాణిజ్యాన్ని సృష్టించింది. ఈ సంవత్సరం 25 శాతం వృద్ధి పొందింది.

# వశిష్ట గోదావరి లో భక్తుల పుణ్యస్నానాలు

**నర్సాపురం లక్ష్యం న్యూస్**

కార్తీక మాసం బుధవారం మొదటి రోజు కావడంతో నదీ తీరాలు భక్తుల శివ నామ స్మరణలతో మారుమ్రోగుతున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం వశిష్ట గోదావరిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు తెల్లవారుజాము నుండే పోటెత్తారు.మహిళలు పుణ్య నదీ స్నానాలు ఆచరించి నది ఒడ్డున ప్రత్యేక పూజలు చేసి నదిలో కార్తీక దీపాలను వదులుతున్నారు.కార్తీక మాసం నదీ స్నానాలు ఆచరించి కార్తీక దీపాలను వెలిగించి నదిలో వదిలితే సకల పాపములు పోయి పుణ్యఫలం లభిస్తుందని పండితులు చెబుతున్నారు.

# భీమేశ్వర ఆలయంలో కార్తీకమాసం పూజలు

**సామర్లకోట లక్ష్యం న్యూస్**

పంచారామ క్షేత్రాలో ఒకటైన కాకినాడ జిల్లా సామర్లకోట బాలత్రిపుర సుందరి సమేత శ్రీ చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి...ఈవో బల్ల నీలకంఠం,ఆలయ కమిటీ చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.తెల్లవారుజామున స్వామివారి తొలి పూజ నిర్వహించారు.ఆలయ కోనేరులో స్థానాలు ఆచరించి భక్తులు ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని,అమ్మవారిని దర్శించుకున్నారు......

# ఆగి ఉన్న లారీని కారు ఢీకొని ఒకరి మృతి

**తూర్పుగోదావరి లక్ష్యం న్యూస్**

కడియం మండలం కడియపులంక (బుర్రిలంక) గోకుల్ నర్సరీ సమీపంలో 216ఏ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు హైవే పెట్రోలింగ్ అధికారులు తెలిపారు. గాజువాక అగనంపూడికి చెందిన దాసరి కిరణ్ కుమార్ (26) విజయవాడ నుండి విశాఖపట్నం కారులో వెళుతూ బుధవారం ఉదయం కడియపులంక వద్ద ఆగి ఉన్న లారీని అదుపుతప్పి కారుతో ఢీ కొనడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు వారు వెల్లడించారు. హైవే సేఫ్టీ అధికారులు క్రేన్ సహాయంతో లారీ నుండి కారును వేరు చేసి మృతదేహాన్ని బయటకు తీశారు. దీనిపై కడియం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు.ద

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తృటిలో తప్పిన ప్రమాదం

**తిరువనంతపురం లక్ష్యం న్యూస్**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ప్రమాదం తృటిలో తప్పింది. ఆమె ల్యాండ్ అయిన హెలిప్యాడ్ కుంగడంతో హెలికాప్టర్ ఒక పక్కకు ఒరిగింది. కేరళ రాష్ట్రం కొచ్చిలోని ప్రమదం స్టేడియంలో ద్రౌపది ముర్ము ల్యాండ్ అయిన హెలిప్యాడ్ కుంగడంతో, హెలికాప్టర్ ఒక పక్కకు ఒరిగిపోయింది. వెంటనే పోలీసులు అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై హెలికాప్టర్ను నెట్టి పక్కకు పెట్టారు.

# ఇంటర్ లో తగ్గిన పాస్ మార్కులు

**విజయవాడ అక్టోబరు 22, లక్ష్యం న్యూస్**

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈసారి కాస్త ముందుగానే నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23వ తేదీ నుంచి ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు మొదలవనున్నాయి. మరోవైపు ఇంటర్ పరీక్షల ఫీజు గడువు అక్టోబర్ 22వ తేదీతో ముగియనుంది. ఆ తర్వాత రూ.1,000 ఆలస్య రుసుముతో అక్టోబర్ 30 వరకు ఫీజు చెల్లింపుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు ఇటీవల తెలపింది. థియరీ పేపర్లకు రూ.600, ప్రాక్టికల్స్‌కు రూ.275, బ్రిడ్జికోర్సు సబ్జెక్టుకు రూ.165 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అయితే 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ విద్యార్థుల పాస్ పర్సంటేజీ, పాస్ మార్కుల విధానంలోనూ కీలక మార్పులు రానున్నాయి. ఈ మేరకు తాజాగా ఇంటర్ బోర్డు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం ఇంటర్ జాగ్రఫీ పేపర్ మార్కుల విధానంలో గతంలో మాదిరి 35 శాతం మార్కులు రావల్సిన అవసరం లేదు. ఇకపై కనీసం 30 మార్కులు వచ్చినా ఉత్తీర్ణత పొందినట్లుగానే పరిగణిస్తారు.2025-26 విద్యా సంవత్సరంలో ఫస్ట్ ఇయర్ రెగ్యులర్ విద్యార్థులకు జాగ్రఫీ ప్రశ్నపత్రం 75 మార్కులకు ఉంటుంది. దీన్ని 85 మార్కులకు చేశారు. కొత్త మార్పులతో జాగ్రఫీని ఎలెక్టివ్ (ఛాయిస్) సబ్జెక్టుగా పరిగణిస్తారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రంతో సమానంగా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. అంటే జాగ్రఫీ ప్రాక్టికల్ పరీక్షలను 50 మార్కులకు బదులు 30 మార్కులకు నిర్వహిస్తారు. ఈ ప్రాక్టికల్ పరీక్షలో కనీసం 35 శాతం అంటే 11 మార్కులు రావాల్సి ఉంటుంది. దీన్ని 30%కి తగ్గించడంతో 9 మార్కులు వస్తే ఉత్తీర్ణత పొందినట్లుగా పరిగణిస్తారు. 2025-26 విద్యా సంవత్సరంలో రెగ్యులర్ అభ్యర్థులుగా ప్రవేశం పొందిన ఇంటర్ విద్యార్థులకు మాత్రమే ఇది వర్తిస్తుంది.

# 300 ఇళ్లు...

# 350 సర్కార్ కొలువులు

**కడప అక్టోబరు 22, లక్ష్యం న్యూస్**

కడపలోని పెద్ద తండా గ్రామం జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోంది. 300 ఇళ్లున్న ఈ మారుమూల తండాలో.. ఒక్కరు ఇద్దరూ కాదు.. ఏకంగా 350 మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. కనీస సౌకర్యాలు లేని ప్రాంతం నుంచి వచ్చిన ఈ తండా వాసులు విద్య విలువను గుర్తించి కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగారు. పేదరికాన్ని జయించి, బాగా చదువుకుని ప్రభుత్వ కొలువులు సాధించారు. ఇళ్ల కన్నా.. ఎక్కువ సంఖ్యలో ఉద్యోగస్తులు ఉండటం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరుస్తోంది. కొన్నాళ్ల క్రితం వరకు కూడా ఊరికో ప్రభుత్వ ఉద్యోగి ఉంటే చాలా గొప్పగా భావించేవారు. అయితే ఇప్పుడు చాలా మంది యువత ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకుని ఆదిశగా కష్టపడుతున్నారు. కనుక ప్రతి గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య పెరుగుతోంది. అయితే ఇప్పుడు మనం చెప్పుకోబోయే గ్రామం మాత్రం వీటన్నింటికి భిన్నం. ఇక్కడ మొత్తం ఇళ్ల సంఖ్య 300 అయితే ఉద్యోగాలు చేసే వారి సంఖ్య.. 350. వీరిలో ప్రభుత్వ ఉద్యోగులే అధికం. అవును మీరు విన్నది నిజమే. ఇక్కడి చాలా ఇళ్లలో తప్పనిసరిగా ఓ ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారు. కొన్ని ఇండ్లలో ఇద్దరు, ముగ్గురు కూడా ఉన్నారు. మరి ఇంత మంది ప్రభుత్వ కొలువులు సాధించారంటే ఇదేదో బాగా అభివృద్ధి చెందిన ప్రాంతం, పట్టణాలకు దగ్గరగా ఉన్న ప్రాంతం అనుకుంటే పొరపాటే.ఇదొక మారుమూల తండా. కనీస సౌకర్యాలకు ఆమడ దూరంలో ఉంది ఈ తండా. ఇక్కడ నుంచి కాలేజీకి వెళ్లాలంటే.. 50 కిలోమీటర్లు ప్రయాణించాలి. ఇంటికి దగ్గర్లోనే బడి ఉన్నా.. చదువుకోమంటే బద్దకించే వారు ఎందరో ఉన్నారు. కానీ ఈ తండా వాసులు మాత్రం అలా కాదు. వారికి చదువు విలువ తెలుసు. అందుకే గ్రామంలోని చాలా మంది బాగా చదువుకుని ప్రభుత్వ కొలువు సాధించి.. ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. మరి ఇంతకు ఈ తండా ఎక్కడ ఉంది అంటే.... కంభంవారిపల్లి మండలంలోని జిల్లేళ్లమంద పంచాయతీ పరిధిలో ఉంది పెద్ద తండా. ఇది చుట్టు పక్కల గ్రామాలకు ఆదర్శరంగా నిలుస్తుంది. సుమారు 40 సంవత్సరాల క్రితం ఇక్కడ కనీస సౌకర్యాలు లేవు. వైద్యం, విద్య తండా వాసులకు అందని ద్రాక్ష. అలాంటి గ్రామం నేడు జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోంది. ఊళ్లో ఇక్కడ సుమారు 300 గడపలు ఉంటే.. ఉద్యోగులు సుమారు 350 మంది ఉన్నారు. అటవీ ప్రాంతం కావడంతో ఈ గ్రామస్తుల పుర్వీకులు.. కట్టెలు కొట్టి, అడవిని నమ్ముకొని జీవనం సాగించేవారుఅయితే తమలానే తమ పిల్లలు కష్టపడకూడదని భావించిన వారు.. పిల్లలను బాగా చదివించారు. పిల్లలు కూడా తల్లిదండ్రుల కష్టాన్నిఅర్థం చేసుకుని.. బాగా చదివారు. ఎక్కువ మంది పట్టణ ప్రాంతాల్లోని వసతి గృహాల్లో ఉంటూనే చదివి, ఉన్నత స్థాయికి ఎదిగారు. ప్రస్తుతం గ్రామంలో టీచర్లు, ప్రధానోపాధ్యాయులు, పోలీసులు, బ్యాంకు మేనేజర్లు, ఆర్టీసీ ఉద్యోగులు, టీటీడీ ఉద్యోగులు, వైద్యులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఉన్నారు. వీరంతా నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారే కావడం విశేషం. పేదరికానికి భయపడకుండా బాగా చదవి.. మంచి ఉద్యోగం సాధించి.. ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P.
and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO